తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 05.03.2025 | సంపుటి : 11 సంచిక : 233 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## ఫైనల్‌కు టీమ్ఇండియా

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమ్ఇండియా ఫైనల్‌కు చేరింది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ ఓటమికి కంగారూలపై భారత్ ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. విరాట్ కోహ్లీ (84; 98 బంతుల్లో 5 ఫోర్లు) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

వివరాలు స్పోర్ట్ పేజీలో..


## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

నిమిషం నిబంధన ఎత్తివేత

5 నిమిషాల వరకు అనుమతి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో

మిగతా 2లో..



పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ..

## రాష్ట్రప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

ఈనెల 22లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

విచారణ 25కు వాయిదా

న్యూఢిల్లీ(జనంసాక్షి):బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన

మిగతా 2లో..



వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో

## రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

అందువల్లే వల్లే ఔషధ ధరలు పెరిగాయి

ఇదే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారింది :సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా

మిగతా 2లో..

ధాన్యం బకాయిలు

# విడుదల చేయండి

2014-15 సంవత్సరానికి సంబంధించి రూ.1468.94 కోట్లను అందజేయండి



కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రానికి రావాల్సిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు చెల్లించండి

సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలి

పెండింగ్ నిధులనూ విడుదల చేయండి

కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌లు విజ్ఞప్తి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన

మిగతా 2లో..

## రేపు మంత్రివర్గ కీలక సమావేశం

కులగణన, ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం




హైదరాబాద్(జనంసాక్షి): ఈ నెల 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు.ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. పలు ప్రాజెక్టులపై చర్చించారు. వాటిపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశముంది.

ఎట్టకేలకు..

## కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ



టన్నెల్ సహాయక చర్యల్లో కీలక పురోగతి

నాగర్‌కర్నూల్‌బ్యూరో(జనంసాక్షి):నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద,

మిగతా 2లో..

తెలంగాణ పర్యాటక అభివృద్ధికి

## అత్యంత ప్రాధాన్యత


రాష్ట్రంలో టూరిజం వనరులను వినియోగంలోకి తీసుకురావాలి

ప్రభుత్వానికి ఆదాయం రాని పిపిపి ప్రాజెక్టులపై సమీక్షించండి

సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల చుట్టు కొత్త ప్రాజెక్టులు తీసుకురండి

ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో 2025- 26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజీ శాఖలకు సంబంధించి ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన టూరిజం పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు అనుగుణంగానే బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి టూరిజం ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడానికి కావలసిన వనరులు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



ఎకో టూరిజం, మెడికల్- వెల్నెస్ టూరిజం, టెంపుల్ టూరిజం, స్పిరిచ్యురల్ టూరిజం అభివృద్ధి కోసం పర్యటక శాఖ రూపొందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా బడ్జెట్లో తగిన ప్రాధాన్యతను ప్రభుత్వం కల్పిస్తుం దన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా టూరిజం శాఖకు కేటాయించిన ప్రాంతాలు అత్యంత విలువైన ఆస్తులుగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని అన్నారు. వాటిని నిర్దేశిత కాలంలో అభివృద్ధి చేసి

మిగతా 2లో..



## డీ లిమిటేషన్‌తో ఎంపీ సీట్లు తగ్గవు

త్వరలో రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్(జనంసాక్షి):డీలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జనగణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల

మిగతా 2లో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

## మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు

జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి):అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా

మిగతా 2లో..

## సీసీఐని అమ్మేందుకు కుట్రలు

- నమ్మి ఓట్లేసినందుకు మీరిచ్చే బహుమతి ఇదేనా?
- బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం
- కార్మికుల ఆవేదన, ఆర్తనాదాలు వినిపించడం లేదా?
- కేంద్రప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న

మిగతా 2లో..



కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే

## మళ్లీ ప్రజాతీర్పు కోరాలి

పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ప్రజాతీర్పు

మిగతా 2లో..

## కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు

హైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్(జనంసాక్షి): భారాస అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే చట్టప్రకారం అనర్హుడిగా

మిగతా 2లో..

ఉక్రెయిన్‌కు అమెరికా మిలిటరీ సాయం



## నిలిపివేత

ట్రంప్ సంచలన నిర్ణయం • ప్రకటించిన వైట్‌హౌస్

వ్యతిరేకించిన యూరోపియన్ యూనియన్ దేశాలు

రష్యాకు లొంగిపోయేలా చేయడానికే : కీవ్

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది.ఈ క్రమంలో అగ్రరాజ్యం కీలక నిర్ణయం తీసుకుంది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేసింది. వైట్ హౌస్‌కు చెందిన ఓ అధికారి ఈ విషయాన్ని వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ శాంతిస్థాపనపై దృష్టిసారించారు. మా భాగస్వాములు కూడా ఆ లక్ష్యానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. మేము మా సాయాన్ని నిలిపివేస్తున్నాం. ఇది ఒక పరిష్కారాన్ని చూపిస్తోంది' అని ఆ అధికారి తెలిపారు. అయితే, ఇది తాత్కాలి కమేనని వెల్లడించారు. రష్యాతో శాంతి చర్చలకు కీవ్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయి న్‌లోని

మిగతా 2లో..

### చైనాపై ట్రంప్ సుంకాల మోత

ఆ దేశంపై టారిఫ్‌లను రెట్టింపు చేసిన అమెరికా

బదులుగా ప్రతీకార సుంకాలు విధించిన డ్రాగన్


వార్త 2లో


## భారత్‌తో బలంగానే సంబంధాలు

దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్

ఢాకా(జనంసాక్షి): భారత్- బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు క్షీణించాయనే వాదనలను ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కొట్టిపారేశారు.ఢాకా, దిల్లీల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయన్నారు. బీబీసీ బంగ్లాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడారు.'భారత్- బంగ్లాల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయి. అయితే, ఇటీవల

మిగతా 2లో..







## సింహాలతో సరదాగా..

వంతారా పునరావాస కేంద్రంలో పర్యటించిన మోదీ


పులిపిల్లలతో ప్రధాని మోదీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సంద ర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. ఇది ఒక కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉంది.

### వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో
## రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మారిందని వ్యాఖ్యానించింది. ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తు న్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రైవేటు ఆసుపత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమైపోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికీ గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇదే విషయమై గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవసర ఔషధాలు అందుబాటు రేటులో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయించినట్లు తెలిపాయి. ఆసుపత్రిలోని ఫార్మసీలోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమచ్చింది.

## ధాన్యం బకాయిలు విడుదల చేయండి

బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంగళవారం కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.



## కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి. 200 అడుగు లు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తిం చలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

### పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ..
## రాష్ట్రప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాసిహ్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

## మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు

సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.

## డైరీ ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్(జనంసాక్షి) :** పరిశ్రమల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం 2025 డైరీని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి. మల్సూర్, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇ.విష్ణువర్ధన్ రెడ్డి, పరిశ్రమల అదనపు డైరెక్టర్ రాజ్ కుమార్, ఇతర సీనియర్ అధికారులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు లాభదాయకమైన విలువైన సమాచారాన్ని పొందుపరిచినందుకు కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. యాక్సెసిబిలిటీ, సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఇ-డైరీ ఫార్మాట్‌లో చూడటం అద్భుతంగా ఉంటుందన్నారు.



### డీ లిమిటేషన్‌తో
## ఎంపి సీట్లు తగ్గవు

అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం. జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదని లక్ష్మణ్ అన్నారు.

## భారత్‌తో బలంగానే సంబంధాలు

కొన్ని విభేదాలు తలెత్తాయి. అవి వచ్చి పోయే మేఘాల్లాంటివి. తప్పుడు సమాచారం, దుష్ప్రచారాలే ఈ సంఘర్షణలకు కారణం. వీటిని తొలగించేందుకు, ఇరుదేశాల మధ్య సహకారాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మా అధికారులు నిరంతరం ఆ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు' అని యూనస్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ క్రమంలోనే అక్కడున్న హిందూ మైనార్టీలపై దాడులు జరిగాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు తన ఆందోళనను వ్యక్తంచేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి.

## కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు

ప్రకటించవచ్చున్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా.. ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిల్‌కు అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని.. ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో.. విచారణను కోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

## స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎందుకు సమాధానాలు ఇవ్వలేదని స్పీకర్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(10) ప్రకారం.. రాతపూర్వ సమాధానాలు టేబుల్‌పై ఉంచాలని గుర్తు చేశారు. గత అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం రాలేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ ప్రయోజనాల కోసం సభలో ప్రశ్నలు అడగడం, సకాలంలో సమాధానాలు పొందడం సభ్యుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని స్పీకర్‌ను హరీశ్‌రావు కోరారు.

## భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

### ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం

**ముంబై(జనంసాక్షి):** ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశిం చడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. లీజు ఒప్పం దం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెలి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహ ణకు బోర్డ్ సర్వం సిద్దం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవ త్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవ నున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతా యని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు.

## పర్యాటక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

పర్యాటకులను ఆకర్షించే విధంగా వినియోగంలోకి తీసుకురావడం వల్ల రాష్ట్రానికి ఆదాయ వనరులు వస్తాయన్నారు. పి పి పి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను చేపట్టడానికి రాష్ట్రంలో చాలా మంది ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. పిపిపి పద్ధతిలో చేపట్టే పర్యాటక ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే పీపీపీ పద్ధతిలో నడుస్తున్న టూరిజం ప్రాజెక్టుల నుంచి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికి రాని యెడల వాటిని సమిక్షించాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా సమిక్షించి ప్రభుత్వానికి ఆదాయం తీసుకురావడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. నగర ప్రజలు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి అనుగుణంగా హైదరాబాద్ నగరం చుట్టూ అటవీ శాఖ 59 బ్లాక్ లను గుర్తించి అర్బన్ పార్కులుగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, టూరిజం శాఖ కూడా కొత్త ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ అనేక రకాలుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఫారెస్ట్, టూరిజం శాఖలు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంద న్నారు. వర్క్ ఫ్రం హోం పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల్లో టూరిజం శాఖ ఆహ్లాద కరమైన వాతావరణాన్ని కల్పిస్తూ కొత్త ప్రాజెక్టులను తీసుకురావాలని సూచించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగులు అక్కడికి వచ్చి పని చేసుకోవడానికి కావలసిన ఆహ్లాదకరమైన వాతావరణం, వసతులు, తగిన భద్రత, వైఫై సౌకర్యం ఉండే విధంగా డిజైన్ చేసుకోవాలన్నారు. ఇలాంటి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు నిత్యం ఇంట్లో ఉండి పని చేస్తున్నామన్న ఫీలింగ్ ను దూరం చేసిన వారమవుతామని వివరించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న హరిత హోటల్స్ నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాట కులు పెద్ద ఎత్తున హరిత హోటల్స్‌ను వినియోగిం చుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. నష్టాల్లో నడుస్తున్న హోటళ్ళను లాభాల బాటలోకి తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్, టూరిజం డైరెక్టర్ హనుమంతు జెండగే పాల్గొన్నారు.

## చైనాపై ట్రంప్ సుంకాల మోత

**బీజింగ్(జనంసాక్షి):** సుంకాల విషయంలో చైనాకు గట్టి షాకిచ్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు విధించగా..తాజాగా దాన్ని 20శాతానికి పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవ డంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధ్యక్షుడు తెలిపారు. అందుకే, ఆ దేశంపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు.. కెనడా మెక్సికో దిగుమతులపై 25శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు. మార్చి 4 నుంచి అవి యథావిధిగా అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారంలోకి రాగానే.. మిత్ర దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనా పైనా సుంకాల (ఁజీతీఱటటబ) కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 4వ తేదీ నుంచే ఇవి అమల్లోకి వస్తాయని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో మెక్సికో (ఓవలీతిఇనీ) అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, కెనడా ప్రధాని ట్రూడో అమెరికా అధ్యక్షుడితో ఫోన్‌లో చర్చలు జరిపారు. సరిహద్దు భద్రతకు సైన్యాన్ని మోహరిస్తామని, వ్యవస్థీకృత నేరాలు, మనీలాండరింగ్, ఫెంటనిల్‌పై పోరాటానికి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. దీంతో సుంకాల అమలును నెల రోజుల పాటు వాయిదా వేసేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. ఆ గడువు నేటితో ముగియడంతో మెక్సికో, కెనడాపై సుంకాలు అమల్లోకి వస్తాయని అధ్యక్షుడు వెల్లడించారు. ఇక, ఆ దేశాలకు ఎలాంటి అవకాశాలు మిగిలి లేవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అయితే, చైనాపై మాత్రం గత నెల నుంచే సుంకాలు అమల్లోకి రాగా.. తాజాగా వాటిని రెట్టింపు చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే పలు ఉత్పత్తులపై 25శాతం, చమురు, సహజవాయువు, విద్యుత్తుపై మాత్రం 10% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. దీనికి ప్రతిగా ట్రూడో కూడా అగ్రరాజ్యంపై సుంకాలు విధించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇవి కూడా మంగళవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ సుంకాల దెబ్బకు అమెరికా మార్కెట్లు కుదేలే య్యాయి. సోమవారం (అమెరికా కాలమానం ప్రకారం) నాటి ట్రేడింగ్‌లో సూచీలు పతనమయ్యాయి. డోజోన్స్ 1.48శాతం, ఎస్అండ్‌పీ సూచీ 1.76శాతం, నాస్‌డాక్ 2.64శాతం కుంగాయి. ఈ ప్రభావం ఆసియా-పసిఫిక్, ఆస్ట్రేలియా మార్కెట్లపైనా పడింది. టోక్యో, హాంకాంగ్, సిడ్నీ సూచీలు నష్టాలతో ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ 2.43శాతం మేర నష్టాల్లో ఉంది.

**డ్రాగన్ ప్రతీకార సుంకాలు**

టారిఫ్‌లను రెట్టింపు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు షాక్ ఇవ్వగా.. తాజాగా డ్రాగన్ గట్టి బదులిచ్చింది. యూఎస్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 10 నుంచి 15 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. సోయాబీన్, పోర్క్, ఇతర ఉత్పత్తులపై 10 శాతం, చికెన్, మొక్కజొన్న, పత్తి వంటి ఉత్పత్తులపై 15 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. మార్చి 10 నుంచి అవి అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది ఇదిలాఉంటే.. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ప్రస్తుతం దానిని 20 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. ఈమేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమరవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫల మవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధ్యక్షుడు తెలిపారు. అందుకే టారిఫ్‌లను రెట్టింపు చేస్తున్నట్లు వెల్లడించారు. కెనడా మెక్సికో దిగుమతులపై 25శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు. మార్చి 4 నుంచి అవి యథావిధిగా అమల్లోకి వస్తాయని స్పష్టంచేశారు. దీనికి ప్రతిగా ట్రూడో కూడా అగ్రరాజ్యంపై సుంకాలు విధించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు.

## ఉక్రెయిన్‌కు అమెరికా మిలిటరీ సాయం నిలిపివేత

అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్‌స్కీ గతవారం శ్వేతసౌధానికి వెళ్లారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఆగ్రహం తెప్పించింది. సాయం అందించిన దేశానికి కృతజ్ఞతలు చెప్పడం మాని.. అవమానిస్తున్నారంటూ వారు జెలెన్‌స్కీపై మీడియా ముందే మండిపడ్డారు. ఈ చర్చలు కాస్తా రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే శ్వేతసౌధం నుంచి జెలెన్‌స్కీ బయటకు వచ్చేశారు. ఇక, అగ్రరాజ్యంతో ఖనిజాల ఒప్పందానికి తాము సిద్ధమేనని లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం అనంతరం జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని, ట్రంప్‌తో మరోసారి భేటీకి వెళ్తానన్నారు. రష్యాతో యుద్ధం ముగింపు ఇంకా సుదూరతీరంలోనే ఉందని, అప్పటివరకు అగ్రరాజ్యం సహకారం అందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలోనే వాషింగ్టన్ మిలిటరీ సాయం నిలిపివేయం గమనార్హం.

**రష్యాకు లొంగిపోయేలా చేయడానికే మిలిటరీ సాయం నిలిపివేత: కీవ్**

రష్యాతో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు సైనిక సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరే కంగా తీసుకుంటున్న చర్యలు క్రమంగా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్న ట్లు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మధ్య వాగ్వాదం నెలకొన్న నేపథ్యంలో కీవ్‌పై ఒత్తిడి తీసుకురావడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని యూరోపియన్ దేశాలు ఆరోపించాయి. అగ్రరాజ్యం సాయం లేకుండా కీవ్ రష్యాతో పోరాటం చేయగలదా అని ఆందోళన వ్యక్తం చేశాయి.

## సీసీఐని అమ్మేందుకు కుట్రలు

డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే
## మళ్లీ ప్రజాతీర్పు కోరాలి

కోరాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. భారాస నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేయించి ప్రజాతీర్పు కోరాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఫిరాయింపుల గు రించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని రాహుల్‌గాంధీకి సూచించారు.

# ప్రభుత్వాసుపత్రిలో మరోసారి వసూళ్ల పర్వం






- పదిహేను వందల రూపాయలు ఇస్తేనే శిశువును ఇస్తాం..
- ఆపరేషన్ థియేటర్ లోనే వసూళ్లకు దిగిన సిబ్బంది..
- ఇది షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితి..
- ఆసుపత్రి సూపరిండెంట్ కు బాధితుల ఫిర్యాదు..

**షాద్‌నగర్ (జనంసాక్షి) :** మీకు బాబు పుట్టాడు పదేహేనువందల రూపాయలు ఇస్తేనే (శిశువు)ను మీకు ఇస్తాం అంటూ ఏకంగా (ఓటి) ఆపరేషన్ థియేటర్ లోనే వసూళ్ల పర్వం మొదలు పెట్టారు వైద్య ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది ఇది రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కమ్యూనిటీ ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న దుస్థితి దీంతో బాధితులు ఆసుపత్రి సుపరిండెంట్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు ఈ మధ్యకాలంలో ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తిన క్రమంలో మరోసారి సిబ్బంది చేతివాటం బయటపడింది షాద్ నగర్ పట్టణానికి చెందిన శ్రావంతి అనే గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో ఆసుపత్రికి రావడంతో మంగళవారం నాడు ఉదయం ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది ఆపరేషన్ థియేటర్లో ఉన్న సిబ్బంది శ్రావంతి భర్త అశోక్ ను పిలిచి తమకు పదిహేను వందల రూపాయలు ఇస్తేనే మీకు శిశువును ఇస్తామని చెప్పడంతో తన వద్ద వెయ్యి రూపాయలు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో పదిహేను వందల రూపాయలు ఇవ్వాల్సిందేనని వైద్య సిబ్బంది పట్టుపట్టడంతో బాధితుడు అశోక్ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు తన వద్ద డబ్బులు డిమాండ్ చేశారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు..

## ఇష్టంతో పరీక్షలు రాయండి

- ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్‌దిబెస్ట్

**హైదరాబాద్, మార్చి4 (జనంసాక్షి) :** కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలని ఎమ్మెల్సీ కవిత విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కవిత కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు

# ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** సమ్మక్క సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు. అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖతో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. క్యాంపా పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం





- ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య హామీ
- ప్రజా భవన్ కు భారీగా తరలివచ్చిన మినీ అంగన్ వాడి టీచర్స్

**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న నాలుగు వేల మంది మినీ అంగన్ వాడి టీచర్ల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ హామీ ఇచ్చారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ కు రాష్ట్రంలోని మినీ అంగన్‌వాడీ టీచర్స్ భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని చిన్నారెడ్డి, దివ్యకు అందజేశారు. మినీ అంగన్ వాడి టీచర్స్ కు హెల్పర్స్ ను నియమించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాల ను వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనాల పెంపు హామీలను నిలబెట్టుకోవాలని వంటి పలు అంశాలను పరిష్కరించాలని మినీ అంగన్ వాడి టీచర్స్ వినతి పత్రంలో కోరారు. ఈ హామీలపై చిన్నారెడ్డి, దివ్య సానుకూలంగా స్పందించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 4 (జనంసాక్షి) :** రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరాను పర్యవేక్షించాలని,ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని,రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలని,యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్ శాంతి కుమారి జిల్లాల్లో కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కాగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ వి.విక్టర్, నీటి పారుదల శాఖ సిఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా.పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## చేపల వేటకు వెళ్లి విద్యుద్ఘాతంతో

# యువకుడు మృతి

**మరిపెడ మార్చి 4(జనంసాక్షి):** చేపల వేటకు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. మరిపెడ మండలం, పురుషోత్తమాయ గూడెం విలేజ్ కి చెందిన జర్పుల శశి(20)బంధువులతో కలిసి గ్రామ శివారు ఆకేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. కరెంట్ తీగతో చేపలు పట్టే క్రమంలో విద్యుదాఘాతానికి గురై శశి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని ఎస్సై తెలిపారు.

# నీటి సరఫరా సౌకర్యం, డ్రైనేజీ పైప్ లైన్‌లను ఏర్పాటు చేయండి

- గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీలో సౌకర్యాల కల్పనకు కృషి చేయండి
- హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి టీఎన్జీవో వినతి



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** గచ్చిబౌలి టీఎన్జీవో ముచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో వాటర్ ఫెసిలిటీ, నల్ల కనెక్షన్లు లో నీటి ప్రెషర్ పెంపు, నూతన డ్రైనేజీ పైపులైన్ల వ్యవస్థ ఏర్పాటు, అదనపు నీటి పైప్ లు ఏర్పాటు తదుపరి మౌలిక సమస్యలపై హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి విన్నవంచారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుస్సెని ముజీబ్, టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ కస్తూరి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ జనరల్ మేనేజర్ ఖాదర్ నేతృత్వంలో కలిసి సొసైటీ ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వినతి పత్రం సమర్పించారు. టీఎన్జీవో సంఘం విజ్ఞప్తి మేరకు ఎండీ అశోక్ రెడ్డి వెంటనే స్పందించి టీఎన్జీవో కాలనీ సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా నూతన డ్రైనేజీ లైన్‌ల ఏర్పాటు చేయించడం, నల్ల కనెక్షన్లు ద్వారా సరఫరా అవుతున్న నీటి ప్రెషర్ పెంపు కోసం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. టీఎన్జీవో సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లలో చెల్లని ఓట్లు

- ఎలా ఓటు వేయాలో తెలియని అక్షరస్యులు
- మండిపడుతున్న నెటిజన్లు



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం కలకలం రేపుతోంది. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని ఓటేస్తున్నారు. అయితే నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. తాజా గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలే దీనికి అతిపెద్ద ఉదాహరణ. ఉభయ రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో పలు చోట్ల గందరగోళం నెలకొంది. ముఖ్యంగా కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో వేలకు వేలు చెల్లని ఓట్లు నమోదయ్యాయని తెలుస్తోంది. మొత్తం 2 లక్షల 50 వేల ఓట్లు పోలైతే.. అందులో దాదాపుగా 40 వేల ఓట్ల పైచిలుకు చెల్లనివిగా తేలాయని సమాచారం. దీంతో అంతా షాక్ అవుతున్నారు. పట్టభద్రులై ఉండి ఓట్లు సరిగ్గా వేయకపోవడం ఏంటని బిత్తరపోతున్నారు. ఇన్ని చదువులు చదువుకొని కనీసం ఓటు కూడా కరెక్ట్‌గా వేయడం లేదు.. ఇన్ని వేల ఓట్లు చెల్లకపోవడం ఏంటని విస్మయానికి లోనవుతున్నారు. చెల్లని ఓట్లు భారీగా కావడంతో అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. అధికారుల అలసత్వమే దీనికి కారణమని.. ఓటు అవేర్నెస్ సరిగ్గా చేయకపోవడం వల్లే ఓటర్లు వేసిన ఓట్లు చెల్లకుండా పోయాయని అంటున్నారు. ఈ విషయంపై ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరా తీశారు. చెల్లని ఓట్ల గురించి తెలుసుకొని ఆయన షాక్ అయ్యారు. చదువుకున్న వారికి ఓటు ఎలా వేయాలో కూడా తెలియకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. తగినంత పరిజ్ఞానం లేకపోవడం వల్లే నమోదయ్యాయని తెలుస్తోంది. పట్టభద్రుల అవగాహన లోపంతో ఎక్కువగా చెల్లని ఓట్లు నమోదయ్యాయని వినిపిస్తోంది. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూ వల్ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లేట్ అవుతోందని సమాచారం. ఫలితాల్లో ఒక్కో ఓటు కీలకమైన నేపథ్యంలో ఏకంగా వేలకు వేలు ఓట్లు చెల్లనివిగా తేలడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చదువుకున్న వారు కనీసం ఓటు సరిగ్గా వేయకపోవడం ఏంటి.. అసలు వీళ్లను ఏమనాలి అంటూ ఈ విషయంపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు.

# అంబులెన్స్‌ను తనిఖీ చేసిన పోలీసులు

- కుక్కలను తీసుకెళ్తూ సైరన్ మోగిస్తూ స్పీడ్ డ్రైవర్
- వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు



**హైదరాబాద్, మార్చి4 (జనంసాక్షి) :** అంబులెన్స్ సైరన్ వినిపిస్తే.. ఎవరైనా సరే సైడ్ ఇస్తారు. ఎందుకంటే అందులోని బాధితుడు.. త్వరగా ఆస్పత్రికి వెళ్తే.. ప్రాణం నిలబడుతుందేమో ఆశ. అయితే అంబులెన్స్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు కొందరు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడే అంబు లెన్స్‌లను కొందరు తప్పుగా ఉపయోగి స్తున్నారు. వాటిని నడిపిస్తున్న డ్రైవర్లు, నిర్వాహకులు అంబులెన్స్‌ల ముసుగులో దందాలు చేస్తున్నారు. లోపల ఎవరు రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ట్రాఫిక్ నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో అంబులెన్స్‌లపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. సైరన్ వేసుకొని కుక్కల్ని తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. హిమాయత్ నగర్ నుంచి మదినగూడ వైపు వెళ్తుండగా పంజాగుట్ట దగ్గర ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. పంజాగుట్ట ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. అంబులెన్స్ పేరుతో.. లోపల ఎలాంటి రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ఎంచక్కా వెళ్లిపోతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంబులెన్స్ వాహనాలకు ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించటంతో.. దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. గతంలో మిర్చి బజ్జి తినేందుకు అంబులెన్స్ డ్రైవర్ సైరన్ వేసుకొని వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు కుక్కలను తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.

# వరకట్నం వేధింపులకు నవవధువు బలి

**హైదరాబాద్, మార్చి4 (జనంసాక్షి) :** రాయదుర్గంలో అదనపు కట్నం వేధింపులకు బలైపోయింది నవవధువు. భర్త, అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది దేవిక. ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవంతంగా ప్రాణం తీసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కానీ, పెళ్లయిన 2నెలలకే వేధించడం మొదలుపెట్టాడు. మొదట.. నువ్వుంటే చాలన్నవాడే.. ఆ తర్వాత కట్నం కావాలంటూ టార్చర్ స్టార్ట్ చేశాడు. దాంతో, కూతురి కోసం.. అల్లుడు అడిగినంత కట్నం ఇచ్చింది తల్లి. ఐదు లక్షల రూపాయల నగదు, 15 తులాల బంగారం ముట్టజెప్పింది. అయినా, అతని.. కట్నదాహం తీరలేదు. ఇంకా ఇంకా డబ్బు తీసుకురావాలని వేధించాడు. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన దేవిక ఎంబీఏ పూర్తిచేసింది. హైదరాబాద్‌లోనే ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. 7 నెలల క్రితం పరిచయమైన మంచిర్యాలకు చెందిన సతీష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది దేవిక. ఇరు కుటుంబాల అంగీకారంతో గోవాలో గ్రాండ్‌గా మ్యారేజ్ చేసుకున్నారు.. ఆ తర్వాత హైదరాబాద్‌లో అంతే గ్రాండ్‌గా రిసెప్షన్‌ని కూడా సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత రాయదుర్గం పరిధిలో ఓ ఫ్లాట్ తీసుకుని నివాసముంటున్నారు. అయితే, పెళ్లయిన రెండు నెలలకే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయ్.. గొడవలు మొదలయ్యాయ్. ఈ గొడవలకు అదనపు కట్నమే కారణమంటోంది దేవిక తల్లి రామలక్ష్మి ఆరోపించింది. దేవిక మృతిపై అనుమానాలు ఉన్నాయంటున్నారు కుటుంబ సభ్యులు. అదనపు కట్నం కోసం తన కూతురిని భర్త శరత్ వేధించే వాడని చెబుతోంది. దేవికను కొట్టి చంపేసి.. ఫ్యాన్‌కు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమెరికా దూకుడు నిర్ణయాలు

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం



అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్), ప్రపంచ బ్యాంక్ 1944లో స్థాపించబడ్డాయి. ఈ రెండు సంస్థలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒక వాంఛనీయ పద్ధతిలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయి. ఐఎమ్ఎఫ్ సంక్షోభంలో ఉన్న దేశాలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందించగా, ప్రపంచ బ్యాంక్ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి పెడుతుంది. ఐఎమ్ఎఫ్‌లో 17.4 శాతం ఓటింగ్ హక్కులు, ప్రపంచ బ్యాంక్‌లో 16 శాతం వాటాతో అమెరికా ఎప్పటి నుంచో ప్రధాన భరోసా దేశంగా ఉంది. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవసరమైతే ఈ సంస్థల నుంచి వైదొలుగుతామంటూ చేసిన బెదిరింపు వ్యాఖ్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై తీవ్రమైన అనిశ్చితిని సృష్టించాయి. అమెరికా వెనక్కు తగ్గితే, ప్రపంచ ఆర్థిక పాలనలో తీవ్రమైన మార్పులు సంభవించడంతో పాటు, అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావం చూపవచ్చు.

**అభివృద్ధి చెందుతున్న దేశాలు, భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం:**
ఆఫ్రికా, దక్షిణాసియా, లాటిన్ అమెరికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంక్ నుంచి పెద్దఎత్తున ఆర్థిక సహాయాన్ని పొందుతున్నాయి. ఐఎమ్ఎఫ్ అర్జెంటీనా, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలకు సంక్షోభాల సమయంలో రుణ సాయం అందించగా, ప్రపంచ బ్యాంక్ తాగునీటి, విద్యుత్, రహదారి నిర్మాణం వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చింది. అమెరికా వెనుకంజ వేస్తే ఈ రెండు సంస్థల ఆర్థిక సామర్థ్యం తగ్గిపోయి, అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత కఠినమైన నిబంధనలతో ఇతర వనరుల కోసం వెతుక్కోవాల్సి ఉంటుంది.
భారతదేశం ప్రస్తుతం ఐఎమ్ఎఫ్ రుణాలపై ఆధారపడటం లేదు కానీ, ప్రపంచ బ్యాంక్ నుంచి మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను అందుకుంటూనే ఉంది. ప్రపంచ బ్యాంక్ ఇప్పటివరకు భారతదేశానికి 100 బిలియన్లకు పైగా రుణాలు అందించి, రవాణా, విద్యుత్, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో కీలక ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చింది. ఐఎమ్ఎఫ్ ఆర్థిక విధానాల పర్యవేక్షణ ద్వారా దేశానికి ఆర్థిక సూచనలు అందించడంతో పాటు, ద్రవ్య, ఆర్థిక పాలనా విధానాలపై ప్రభావాన్ని చూపుతోంది.ఇప్పుడు సడెన్ గా అమెరికా వెనక్కు తగ్గితే, ప్రపంచ బ్యాంక్ నిధుల లభ్యత వెంటనే తగ్గిపోవడంతో భారత అభివృద్ధి ప్రాజెక్టులు నెమ్మదించవచ్చు.
ఐఎమ్ఎఫ్ విధించే కఠినమైన ఆర్థిక నిబంధనల ప్రభావం గతంలో భారతదేశం అనుభవించింది. 1991 ఆర్థిక సంక్షోభం సమయంలో ఐఎమ్ఎఫ్ నుంచి రుణం పొందేందుకు భారత ప్రభుత్వం 67 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఈ రుణానికి ప్రతిగా ఐఎమ్ఎఫ్ వాణిజ్య సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఖర్చుల కోత వంటి కఠినమైన ఆర్థిక సంస్కరణలను అమలు చేయించింది. దీని ద్వారా భారతదేశం మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారినప్పటికీ, ఈ విధానాలు సామాజిక అసమానతలు పెరిగేలా చేశాయి. భవిష్యత్తులో మరో ఆర్థిక సంక్షోభం వస్తే, ఐఎమ్ఎఫ్ నిధుల సామర్థ్యం తగ్గిపోతే, భారత్ వంటి దేశాలు ఆర్థిక అస్థిరతను ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

**వామపక్ష ఆర్థికవేత్తల విమర్శలు:**
వామపక్ష ఆర్థికవేత్తలు ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంక్‌లను పాశ్చాత్య ఆర్థిక సామ్రాజ్యవాద పరికరాలుగా విమర్శిస్తున్నారు. ఈ సంస్థలు బహుళజాతి సంస్థలకు, ఆర్థికంగా ఉన్నత (ఎలైట్ ) వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై కఠిన ఆర్థిక విధానాలను ఒత్తిడి చేస్తున్నాయని వారు విమర్శలు చేస్తున్నారు.

**ఆర్థిక కఠిన నిర్ణయాలు- సామాజిక అసంతృప్తి:**
ఐఎమ్ఎఫ్ రుణం పొందే దేశాలు ఖర్చును తగ్గించుకోవడానికి ప్రజా వ్యయాలను కోత పెట్టాలి. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగాల కోత, పన్నుల పెంపు, ప్రాథమిక సేవల క్షీణత వంటివి చోటు చేసుకుంటాయి. గ్రీస్ (2010-2015) ఐఎమ్ఎఫ్ విధించిన ఆర్థిక కట్టుదిట్టతల వల్ల 25 శాతం ఆర్థిక కోత, 27 శాతం నిరుద్యోగం నమోదు కావడంతో, పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. అర్జెంటీనా (2001) ఐఎమ్ఎఫ్ విధించిన కఠిన ఆర్థిక సంస్కరణల వల్ల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది.

**దేశాలు రుణాల ఉచ్చులో పడిపోతాయి:**
ప్రపంచ బ్యాంక్ అధిక వడ్డీ రుణాలు ఇచ్చి, అభివృద్ధి చెందుతున్న దేశాలను దివాళా తీయించే పరిస్థితికి తీసుకువచ్చింది. జాంబియా, ఘనా దేశాలు ప్రపంచ బ్యాంక్ రుణ భారం వల్ల ఆర్థికంగా అతలా కుతలం అయ్యాయి. ఐఎమ్ఎఫ్ విధానాల ప్రకారం, మొదట అప్పు తీర్చడం, ఆ తర్వాత దేశ ఆర్థిక పునరుద్ధరణ అనే విధానంతో ఇవి ఆర్థికంగా స్వతంత్రత కోల్పోయాయి.

**ప్రైవేటీకరణ ద్వారా నైజం :**
ప్రపంచ బ్యాంక్ బొలివియా (2000) లో నీటి సరఫరా వ్యవస్థను ప్రైవేటీకరించడంతో, ప్రజలు తమ ఆదాయంలో 20 శాతం కేవలం నీటి కోసం ఖర్చు చేయాల్సి వచ్చింది. దీనివల్ల కొచబంబా వాటర్ వార్ అనే ప్రజా ఉద్యమం ఉద్భవించడంతో ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది.

**పర్యావరణ నష్టం - ఆదివాసీల నిర్బంధం :**
భారతదేశంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో నర్మదా డ్యాం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల లక్షలాది మంది ఆదివాసీలు తమ భూములను కోల్పోయారు. అనేక ప్రజా ఆందోళనలు, మేధా పాట్కర్ నాయకత్వంలో జరిగాయి. ఈ ఉద్యమం వలన ప్రపంచ బ్యాంక్ దీనినుంచి వెనక్కు వెళ్లాల్సి వచ్చింది.

**భారతదేశం - గ్లోబల్ ఆర్థిక భద్రత:**
అమెరికా ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంక్‌ల నుంచి వైదొలగితే, చైనా ఈ ఖాళీని భర్తీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే చైనా ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ), బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాలు అందిస్తోంది.
మొత్తంమీద, ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంక్‌లకు నిర్మాణాత్మక సంస్కరణలు ప్రస్తుతం అవసరంలేదు. అమెరికా వీటిని వదిలిపెట్టకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను మెరుగుపరిచే విధంగా తన విధానాలను మార్చుకోవాలి. లేకుంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చైనా ప్రభావానికి లోనయ్యే ప్రమాదం ఉంది. అమెరికా వెనక్కు తగ్గడం కాదు, ఈ సంస్థలను సమర్థంగా మారుస్తేనే సమగ్ర ఆర్థిక భద్రత సాధ్యమవుతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

### ఎవరో నన్ను చదువుతున్నారు?

ఎవరో
నన్ను చూస్తున్నారు
ఎందుకో
మంచిగా మాట్లాడుతున్నారు

ఎవరో
నన్ను పలుకరిస్తున్నారు
ఎందుకో
చెంతకురమ్మని
స్వాగతిస్తున్నారు

ఎవరో
నన్ను చదువుతున్నారు
ఎందుకో
పలువురికి
పరిచయంచేస్తున్నారు

ఎవరో
నన్ను ముట్టుకుంటున్నారు
ఎందుకో
మహదానందంలో
తేలిపోతున్నారు

ఎవరో
నన్ను తడుముతున్నారు
ఎందుకో
ఆప్యాయత చూపిస్తున్నారు

ఎవరో
నన్ను పొగుడుతున్నారు
ఎందుకో
ఆకాశానికి ఎత్తుతున్నారు

ఎవరో
నన్ను దీవిస్తున్నారు
ఎందుకో
నూరేళ్ళు జీవించమంటున్నారు

ఎవరో
నన్ను గమనిస్తున్నారు
ఎందుకో
నాపుస్తకాన్ని
తెరచిపెట్టమంటున్నారు

నా నోట్లో
బంగారుచంచా ఉన్నది
నా వెనుక
అపారసిరిసంపదలు ఉన్నాయి

నా చేతిలో
కమ్మని కవితలున్నాయి
నా గళాన
తియ్యని స్వరాలున్నాయి



గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

### మాటల పల్లకి

రిక్త హస్తాల తో వస్తావు
ఏదో ఓ నింద తో పోతావు
నీ సంపాదన ఓ తేనెతెట్టె
తినడానికి ఉంటాడు ఓ
తెరువరి
నీ డబ్బు ఉన్నంత వరకే
బంధాల హారం
నీ డబ్బు తరిగిందా హారం
మటుమాయం
నీవు ఎదిగే కొద్ది వ్యామోహం
నీ వయస్సు ఉడిగె కొద్ది
వైరాగ్యం
చిగురాకుల చిందేసిన నీ
నవ్వులు
రాలిపోయే పండుటాకులా
నీ దుఃఖాలు

రేడియమ్
9291527757




### పె(గ)ద్ద మనిషి

పె(గ)ద్ద మనిషి నిష్క్రమించాడు
దహన సంస్కారానికి ఏర్పాట్లు
చేశారు
కుటుంబంతో అభిమానజనం కూడా
హాజరు
గంధపు చెక్కలు లెక్కకు మించి
మోపులు మోపులుగా దించి
డ(గ)బ్బు పనుల వాసనలు గాల్లో
వ్యాపించకుండా

కోటం చంద్రశేఖర్
94 92 04 3348

# పరీక్షలు అంటే భయం వద్దు



మార్చ్ 5 వ తేదీ నుండి మార్చ్ 25 వరకు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగబోతున్నాయి బోర్డు 8:45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలో ఉండాలని మొదట ఆదేశించి తర్వాత 9 గంటల తర్వాత ఐదు నిమిషాల గ్రేస్ పిరియడ్ ఇవ్వడం సీసీ కెమెరాలు మధ్య పరీక్షలు నిర్వహించడం మొట్టమొదటిసారి అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కొంత గందరగోళం కు గురి చేస్తుంది. విద్యార్థులను మానసికంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కూడా సిద్ధం చేయాలి పరీక్షల సమయంలో అనవసర గందరగోళాలిగురై పరీక్షలు బాగా రాయక మానసగా ఇబ్బంది పడతారు పరీక్షలు అంటే అదొక భయంగా ఫీల్ అవుతారు అది అకాడమిక్ లో భాగమని మనం మనం సన్నద్ధులను చేయాలి ఇంటర్ వయసు 15 నుంచి 17 సంవత్సరాలు ఉంటుంది అందుచేత టీనేజ్ లో తొందరగా నిర్ణయాలు తీసుకుంటారు ప్రతి పరీక్ష కేంద్రంలో సైకాలజికల్ కౌన్సిలర్ నియమించాలి పరీక్ష అయిన సాయంత్రం తర్వాత విద్యార్థులకు టీవీ రేడియో ఇంటర్నెట్ మధ్యమాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి విద్యార్థులు కూడా భయాన్ని విడి సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పక్క వాడితో పోల్చుకోకుండా గురువులు బోధించిన దాన్ని ఆచరిస్తూ విజయం వైపు అడుగులు వేయాలి కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు సుమారు 5,60,000 పైన తెలంగాణలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు ఫలితాలు భిన్నంగా ఆత్మహత్య లాంటి వాటికి పాల్పడి విలువైన జీవితాలు కోల్పోతున్నారు అకాడమిక్ ఇయర్ లో ఇటువంటి ఒక్క సంఘటన కూడా జరగకుండా తల్లిదండ్రులు పౌర సమాజం కృషి చేయాలి ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం వృధా పోదు అపజయమే విజయం అని మర్చిపోకూడదు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ కూడా ఒకప్పుడు వారి వారి విషయాల్లో ఫెయిల్ అయిన వారే సరాసరి పరిజ్ఞానం ఉన్నవారే ఎక్కువ అందుచేత యోగ ధ్యానం లాంటివి చేసి పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కావొద్దు రాత్రులు నిద్ర లేకుండా చదవవద్దు ప్రశాంతంగా నిర్దిష్ట సమయమే చదువుకోవాలి విజయానికి ఏకాగ్రత ప్రశాంతత ఆత్మవిశ్వాసం ఆయుధాలని మర్చిపోవద్దు మంచి ఆహారం మంచి నిద్ర కూడా పరిసర సమయంలో అవసరం ఆయిల్ ఫుడ్ చికెన్ లో మటన్ లాంటి వాటికి దూరంగా ఉండి మంచి ఆకుకూరలతో ఆహారం స్వీకరించాలి ఇలాంటి కొన్ని చిట్కాలు పాటిస్తే అపజయం మీకు దానికి రాదు. పేపర్లు లీక్ అయితున్నాయి అన్న పుకార్లు కూడా నమ్మవద్దు పక్క సెంటర్లలో కాఫీ నడుస్తుంది లెక్చరర్ జవాబులు చెప్తున్నారు అనే అపోహాలు కూడా నమ్మవద్దు ఆత్మవిశ్వాసమే ఆయుధమని మరవద్దు.

ఉమాశేషారావు వైద్య
సీనియర్ లెక్చరర్, దోమకొండ
9440408080

# ఎక్కువ ఊహించుకుంటున్నారు!

మనిషి అనే వాడు, అతను ఏ స్థాయి వాడు అయినా సరే, తనని తాను ఎక్కువ ఊహించుకోవడం వల్లనే అసలు సమస్య లు వస్తున్నాయి. రాజకీయాల్లో అయినా, ఇంకా ఇతర ఏ రంగంలో ఉన్నవారు అయినా ఇలా ఎక్కువ ఊహించుకుని, సమాజం తో మింగిల్ కాలేక ఒంటరి అయిపోతున్న పరిస్థితి ఉన్నది అంటే అతిషయోక్తి కాదు! వ్యక్తి గత ఈగోలు వారిలో ఇంగితాన్ని దెబ్బ తీస్తున్నాయి. సహజంగా కాలం తో పాటు అప్డేట్ కాలేని వారు, ఏడాదికి మూడు సార్లు మారే వాతావరణం ను అర్థం చేసుకోని వారు, అది ఏ రకం మార్పు అయినా, ఆ మార్పును అంగీకరించని వారుగా ముద్రపడి పోతుంటారు. రంగం ఏదయినా తమని తాము ఎక్కువ, అంటే అతిగా ఊహించుకునే వారు కుప్పలా కూలిపోక తప్పదు, అనేది చరిత్ర చెబుతున్న సత్యం!


**సత్యంమే శాశ్వితం!**
సత్యం అనేదే శాశ్వితం!సత్యంను అసత్యంగా ప్రచారం చేస్తూ, తమ పబ్బం గడుపుకునే వారు ఎంతకాలమూ మనగల లేరు. రాజకీయాల్లో ఇది సమాజం చూస్తున్నది. తనకే ఎక్కువ తెలుసు అని విర్రవీగే వారు కూలిపోడానికి, కొంత సమయం పడుతుంది, కావచ్చు, కాని కూలి పోవడం, మట్టి కరవడం చూసాము, సమాజం కన్నా తాము ఎక్కువ, అతీతులం అని భావించి, తనాషాహీగిరిని కొనసాగించిన, అహం తో పాలన ను విచ్చలవిడిగా చేసిన తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను చూసాము. జనం ఒకప్పుడు ఉద్యమ నేతగా ఆయనను నెత్తిన ఎక్కించుకుని, పది ఏండ్లు అధికారం అంటగట్టి, ఎలా నేలకేసి కొట్టారో చూసాము!ఆ షాక్ నుంచి కేసీఆర్ ఇంకా తేరుకో లేదు, ఆయన అహం ఆయనను ఇంకా తేరుకునే విధంగా అవకాశం ఇవ్వడం లేదు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది ఏండ్ల పాలన కు సంబంధించి ఇదే పరిస్థితి, సేమ్ టూ సేమ్ కనిపిస్తున్నది. మూడో సారి ఎన్డీయే కూటమి సపోర్ట్. తో మళ్ళీ మోడీ పీఎం అయ్యారు!

**పేదోడు ఇంకా పేదోడు అయ్యిండు!**
దేశంలో ఈ పది ఏండ్లలో పేదోడు, ఇంకా నిరుపేద అయ్యాడు, కనీసం నెలకు పది వేలు ఆదాయం కూడ లేని 80 కోట్ల మంది ప్రభుత్వం ఇచ్చే ఐదు కేజీ ల రేషన్ మీద ఆధారపడి బతికే పరిస్థితి ఉన్నది. నిరుద్యోగులు చదువుకున్న వారే 23 కోట్లకు పైగా ఉన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం 100 రోజుల పని, కనీస వేతనం లేదు.ఆడబిడ్డలకు రక్షణ లేదు. అసమానతలు దారుణంగా పెరిగాయి. అధిక ధరలు కోట్ల కుటుంబాలను తీవ్ర ఆర్థిక సంక్షోభం లో ముంచాయి. మొత్తం అబద్ధాలే, మనకు బుక్కెడు బువ్వ పెడుతున్న రైతన్న సుఖంగా లేడు, ఋణ మాఫీ లేదు, కనీస ఆదాయం లేదు, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు!75 ఏండ్ల అమ్రిత్ భారత్, వికసిత్ భారత్ లాంటి పేర్లు, బేటీ బచావో, బేటీ పఢవో, బేటీ బడావో లాంటి ఆకర్షనీయమైన పేర్లు పెట్టి, ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా అదే హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ, మందిర్, మస్జీద్ అంటూ విభజన రాజకీయాలతో పబ్బం గడిపే ఓట్లు అడిగేపరిస్తితిఉన్నది.గత పార్లమెంటు ఎన్నికల ప్రచారంలోనూ అవే విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు,99 శాతం విపక్షాల మీద అబద్దాలు, ఇండియా కూటమి, కాంగ్రెస్ మ్యాను ఫాస్టో మీద దుష్ప్రచారం, మొత్తం ప్రధాని మొదలు,హోమ్ మంత్రి వరకు, బీజేపీ ముఖ్య నేతలు ఈ దేశం ఆత్మ అయిన రాజ్యాంగం ను మార్చే దిశన కదల డంను దేశం చూసింది. వారి పక్కా ఎజండా నే దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీ లకు మోసం చేయడం, ఓట్లు వేయించుకుని రాజ్యాంగం మార్చి, దాదాపు 70 కోట్లు ఉన్న బడుగు, బలహీన వర్గాల కు నష్టం చేయడం, ఈ వాస్తవ పరిస్థితి ని అర్థం చేసుకోవడం అవసరం! అందుకే ఈ నిజం తెలువకుండా గందరగోళంగా మాట్లాడుతున్నారు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. గత. పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ, అంటే బీజేపీ కి 240 దాటక బతికిపోయింది రాజ్యాంగం! లేకుంటే ఏమి చేసే వారో ! ఈ రాజ్యాంగ వ్యతిరేకులు?



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# ఈ భూతాపాన్ని ఆపేదెలా?



మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు దక్షిణ ద్వీపకల్పంలోని ఉత్తర ప్రాంతాలు, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. 1901 తర్వాత అత్యంత వెచ్చని సంవత్సరంగా 2024ని భారత వాతావరణ శాఖ నిర్ధారించింది. ఐఎండి సమాచారం మేరకు గత 124 సంవత్సరాలలో ఈ ఫిబ్రవరి అత్యంత వేడిని నమోదు చేసింది. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ. మొదటిసారిగా దేశవ్యాప్తంగా సగటు కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యంత వెచ్చని నెల. సగటు గరిష్ట ఉష్ణోగ్రత పరంగా ఫిబ్రవరి 2025 రెండవ అత్యంత ఉష్ణోగ్రత నెలగా మారింది. మార్చి నెలలో నెలవారీ గరిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉండొచ్చని కొన్ని దక్షిణ ప్రాంతాలలో తప్ప సాధారణం కంటే తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని, ఈ కాలంలో వాయువ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ నెలవారీ కనిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉండొచ్చని, ఇక్కడ సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండి
తెలిపింది. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో, ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే ! వాడి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎప్పటి నుండో శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నారు. కర్ణుడు చావుకి కోటి కారణాలు అన్నట్లు ఈ భూతాపానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానమైంది అన్ని రకాల కాలుష్యం అన్నది కాదనలేని వాస్తవం. ధరణికి ఈగతి పట్టడానికి అగ్రదేశాల ఆగడాలే. ఎలా అంటారా అయా దేశాలు వాతావరణానికి చేస్తున్న హానే ఎక్కువ. పారిశ్రామికీకరణ రాకతో భూఉష్ణోగ్రతలు వేగంగా పెరిగాయి. కర్మాగారాల నుండి వెలువడే హానికరమైన ఉద్గారాలు భూతాపాన్ని పెంచుతాయి. మానవ, సహజ కారకాలు రెండూ భూమి వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి.

**గ్లోబల్ వార్మింగ్ కారణమా !**
భూమి వేడెక్కడాన్ని భూతాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. దీనికి కారణం వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్హౌస్ వాయువులే ! వాతావరణంలో వేడిని బంధించే వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పగటి పూట సూర్యుడు భూవాతావరణాన్ని వేడి చేస్తాడు. రాత్రి సమయంలో భూమి చల్లబడినప్పుడు వేడి తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తుంది. ఈ ప్రక్రియలో భూ వాతావరణంలోని గ్రీన్హౌస్ వాయువుల ద్వారా వేడిని గ్రహించబడుతుంది. ఇది భూమి ఉపరితలం వేడెక్కేలా చేస్తుంది. సూర్యుని నుండి ఉష్ణశక్తి భూమికి చేరినప్పుడు భూమి ఈ శక్తిలో కొంత భాగాన్ని గ్రహిస్తుంది. మిగిలిన భాగాన్ని వేడిగా అంతరిక్షంలోకి ప్రసరిస్తుంది. భూమి యొక్క ఉపరితల ఉష్ణోగ్రత ఇన్కమింగ్, అవుట్గోయింగ్ శక్తి మధ్య ఈ సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. శక్తి సమతుల్యతలో మార్పు భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత వెచ్చగా లేదా చల్లగా మారుతుంది. ఇది దిగువ వాతావరణంలో భూమిపైన, మహా సముద్రాలలో అనేక ఇతర మార్పులకు దారితీస్తుంది.

**గ్రీన్హౌస్ లేదా హరిత వాయువులు :**
కార్బన్డయాక్సైడ్, మీథేన్, న్యైట్రస్ ఆక్స్కైడ్, ఫ్లోరినేటెడ్లను గ్రీన్హౌస్ వాయువుల నంటారు. మానవ కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక విప్లవం నుండి కీలకమైన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు పెరిగాయి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ సాంద్రతలు గత ఎనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు భూమి వాతావరణంలో అధికంగా ఉన్నాయి. పారిశ్రామిక పూర్వ కాలంలో ఉష్ణోగ్రతతో పోలిస్తే " రెండు డిగ్రీల సెల్సియస్ పెరుగుదల సహజ పర్యావరణం, మానవ ఆరోగ్య శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపడంతోపాటు వాతావరణంలో ప్రమాదకరమైన మార్పులు సంభవించే ప్రమాదం ఉంది. "ఈ కారణాన ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలని అంతర్జాతీయంగా నిర్ణయించడం జరిగింది. మానవ ప్రేరిత భూతాపం ప్రస్తుతం దశాబ్దానికి 0.2 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోంది. ఏడాదికి సుమారు 30 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదలవుతుంది. పారిశ్రామిక పూర్వ కాలం నుండి ప్రస్తుతానికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువుల సాంద్రతలు వరుసగా 48శాతం, 250 శాతం, 20 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఈ వాయువులు వరుసుగా 18 వ శతాబ్దం నుండి దాదాపు 280 పార్ట్స్ పర్ మిలియన్ (పిపియం) నుండి 414 పిపియంకి, 722 పార్ట్స్ పర్ బిలియన్( పిపిబి ) నుండి 1867 పిపిబి కి, 270 పిపిబి నుండి 332 పిపిబి కి పెరిగాయి.

**కారణాలు:**
బొగ్గు, చమురు, శిలాజ ఇంధనాలను కాల్చడం వలన కార్బన్డయాక్సైడ్ , నైట్రస్‌ఆక్సైడ్లు, ఆవులు గొర్రెలు తమ ఆహారాన్ని జీర్ణం చేసేటప్పుడు మీథేన్, నైట్రోజన్ ఎరువులు నైట్రస్‌ఆక్సైడ్లును, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు నుండి క్లోరో ఫ్లోరో కార్బన్లు, ఫోమింగ్ ఏజెంట్లు, మంటలు ఆర్పే యంత్రాలు, ద్రావకాలు, పురుగుమందులు , ప్రొపొలెంటలు నుండి క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్‌లు, హైడ్రో ఫ్లోరోకార్బన్‌లు, పెర్ఫ్లోరోకార్బన్‌లు, సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్‌లు వంటి ఎఫ్ – గ్యాస్లు కారణమవుతున్నాయి. అటవీ నిర్మూలన, వాహనాల అధిక వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్కు కారణాలు. సూర్యుని హానికరమైన రేడియేషన్ల నుండి భూ ఉపరితలాన్ని రక్షించడానికి ఓజోన్ పొర బాధ్యత వహిస్తుంది. కానీ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్‌ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమై సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరి తద్వారా భూమి ఉష్ణోగ్రత పెరుగుతుంది.
వాతావరణంలోని ఏరోసోల్స్ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఏరోసోల్‌లు చాలా చిన్నవిగా ఉండే సూక్ష్మ (ఘన లేదా ద్రవ) కణాలు. ఇవి పెద్ద కణాల వలె త్వరగా ఉపరితలంపై పడకుండా రోజుల నుండి వారాల వరకు గాలిలో ఉండిపోతాయి. శిలాజ ఇంధనాలు జీవపదార్థాలను కాల్చడం వంటి మానవ కార్యకలాపాలు ఈ పదార్థాల ఉద్గారాలకు దోహదం చేస్తాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలె కాకుండా ఏరోసోల్‌ల వాతావరణ ప్రభావాలు అవి దేనితో తయారు చేయబడ్డాయి, అవి ఎక్కడ విడుదలవుతాయి అనే దానిపై ఆధారపడి ఉంటాయి. వాటి రంగు ఇతర కారకాలపై ఆధారపడి ఏరోసోల్స్ సూర్యరశ్మిని గ్రహించవచ్చు లేదా ప్రతిబింబిస్తాయి. సూర్యరశ్మిని ప్రతిబింబించే ఏరోసోల్‌లు, అగ్నిపర్వత విస్ఫోటనాల నుండి కణాలు, బొగ్గును కాల్చడం నుండి వెలువడే సల్ఫర్ ఉద్గారాలు వంటివి శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. నలుపు కార్బన్ (మసిలో ఒక భాగం) వంటి సూర్యరశ్మిని గ్రహించేవి వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి.
క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అనేది జాతీయ అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలలో పారదర్శకతను ప్రారంభించడానికి ఒక సాధనం. ఇటీవల విడుదల చేసిన క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) 2024లో మనదేశం 7 వ స్థానంలో ఉంది. గత యేడాది 8వ స్థానంలో ఉండేది. డెన్మార్క్, ఎస్టోనియా, ఫిలిప్పీన్స్ దేశాలు వరుసగా 4వ, 5వ, 6వ స్థానాలలో నిలిచాయి. మొదటి మూడు స్థానాలు ఏ దేశానికీ కేటాయించ లేదు. సిసిపిఐ యూరోపియన్ యూనియన్తో కలిపి 64 దేశాలకు ర్యాంకింగ్ ఇస్తుంది.

**పరిష్కారాలు :**
పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితం చేయాలి. శిలాజ ఇందనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్, గాలి మరలనుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని అపే ప్రయత్నాలు కొనసాగించాలి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. ప్లాస్టిక్లలకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లో విద్యుత్తును వాడాలి. అధికంగా ఎసిలు వాడకూడదు.
వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ను వినియోగించాలి. అత్యవసరం అయితేనే విమానాల్లో ప్రయాణించాలి. ప్రజలందరికీ గ్లోబల్ వార్మింగ్ గురించి చైతన్య పరచాలి. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి.



జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# ఎమ్మెల్యే ఫిర్యాదుతో ఉపాధ్యాయులపై చర్యలకు సిద్ధమైన అధికారులు

- ప్రిన్సిపాల్‌తో పాటు మరో 15 మంది ఉపాధ్యాయులకు సంజాయిషీ నోటీసులు




**తుంగతుర్తి, మార్చి 4 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం ప్రార్థన సమయానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు తనిఖీ చేశారు ఈ మేరకు 36 మంది ఉపాధ్యాయులు గాను కేవలం ఐదుగురు మాత్రమే ప్రార్థన సమయానికి హాజరు కావడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే కలెక్టర్ తో పాటు గిరిజన సొసైటీకి చెందిన సంబంధిత అధికారులకు గైరాజరైన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫోన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్ సి ఓ బలరాం తోపాటు సొసైటీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశం. పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సమయంలో మరో పదిమందికి పైగా ఉపాధ్యాయులు ఆలస్యంగా పాఠశాలకు వచ్చిన విషయం తెలుసుకున్నారు. అనంతరం నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి అనధికారికంగా విధులకు గైర్ హాజరైన ప్రిన్సిపాల్ తో పాటు మరో 15 మంది ఉపాధ్యాయులకు దీనిపై సంజాయిషీ అడుగుతూ నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్న వారిలో ప్రిన్సిపాల్ అరుణశ్రీ. రెగ్యులర్ ఉపాధ్యాయులు ఎస్ అమరావతి. పి నీలారాణి. ఎస్కే పర్వీన. కే అపర్ణ. పార్ట్ టైం ఉపాధ్యాయులు. జి సరిత. ఎం స్వరూప. కే నాగమణి. ఎస్కే సలీం. ఎల్ విజేత. ఏ రమాదేవి. పి శాంతి. ఆర్ భవాని. ఏం సరిత. పి అమృత. డి నాగమణి తదితరులు ఉన్నారు. ఏకంగా 15 మందికి పైగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సంజయ్ నోటీసులు ఇవ్వడం విషయాన్ని మండలంలో చర్చ నీయాంశంగా మారింది.

# అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 4 (జనం సాక్షి) :** గత 11 నెలలుగా పెండింగ్లో ఉన్న మినీ అంగన్వాడి ల ఏరియాస్ వేతనాలను విడుదల చేయాలనీ,పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని ప్రజా దర్బార్ హైదరాబాదులోని ప్రజావాణి లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అద్వర్యంలో మంగళ వారం వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరుతున్న మినీ అంగన్వాడి లను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టు పాల్పడుతోందని,మినీ అంగన్వాడీ లతో పాటు మేయిన్ అంగన్వాడి లను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారని,హౌస్ అరెస్టులు చేస్తూ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలిస్తున్నారని అంగన్వాడీల పైన నిర్బంధ కాండను ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ,సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు.మంగళవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు.ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీలను అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి తప్ప ఆరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం, నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నా సంగతి ప్రభుత్వము గ్రహించాలని కోరారు. జిల్లా కేంద్రంలో, మద్దూరు, మరికల్, మక్తల్, ధన్వాడ తదితర మండలాల్లో అరెస్ట్ చేసిన అంగన్వాడీలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఏకం కావాలి



**బిజినేపల్లి, మార్చి 4 (జనంసాక్షి) :** బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఏకం కావాలని రాష్ట్ర బీసీ నాయకుడు వట్టి జానయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజేఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన బీసీ చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీవాదంతో ఎంతో మంది పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈమధ్యకాలంలో బీసీవాదం బలంగా వినిపిస్తున్న. తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి సస్పేండ్ చేసి వారి, ఉద్దేశ్యాని చెప్పకనే చెప్పారని ఎద్దేవా చేశారు. పార్టీలు ఏవైనా, జెండా, %×% ఏజెండాలు ఏమీ ఉన్న బీసీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే బీసీవాదంతో ఏకమై మనకు మనమే రాజ్యాధికారం సాధించ కోవాలన్నారు. జనాబాలో తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణ నాయకులను రిజర్వేషన్లు ఇవ్వమని అడగడం కాదని, రాజ్యాధికారం చేపట్టి చట్ట సభల్లో చట్టాలు చేసి వారి జనాభాకు సరిపర రిజర్వేషన్లు మనం చేయాల్సిన రోజు రావాలని అన్నారు. ఈసందర్భంగా బీసీ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ పార్టీలు ఏవైనా నాయకుడిగా బీసీలు ఉండేలా ఎదగాలన్నారు. చట్ట సభల్లో బీసీ నాయకులకు అవకాశాలు దక్కాలంటే బీసీలంతా మద్దతు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లోనే కాకుండా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సైతం బీసీల ప్రాతినిధ్యం పెరిగేలా బీసీలు చైతన్యంగా పనిచేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. జనరల్ స్థానాల్లో బీసీలను పోటీలో నిలిపి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పొందేందుకు ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు. ఈసందర్భంగా బిజినేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బీసీ కమిటీలు వేసి బీసీల్లో చైతన్యం నింపిన దాసరి వెంకటస్వామి, అంతటి రాజేందర్ గౌడ్, ఊర్కొండ రఘుబాబు, సత్యశీలసాగర్, భగవంత్ గౌడ్ తుమ్మల అల్లోజీ, రామన్ గౌడ్, చిన్నయ్యసాగర్, దేశెట్టి రాజేష్ సాగర్లను అభినందిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు సూర్యరావు, విజయ్ కుమార్, శ్రీనివాస్ సాగర్, గంగాధర్, మాజీ సర్పంచులు అవంతి శంకర్, అశోక్, అతినారపు బాలలక్ష్మయ్య, రేమద్దుల రమేష్, నరేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శివ, ఆదినారాయణ, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్

- ప్రత్యేక గ్రీవెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి



కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు.

# నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, మార్చి 4 (జనం సాక్షి) :** జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ -2025 నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఎస్.ఆర్. విద్యానికేతన్, ఎర్రవల్లి సరస్వతి స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, వెంటిలేషన్,తదితర అంశాలను పరిశీలించి, పాఠశాల యాజమాన్యానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ యూజీ-2025 మే 4, 2025 నిర్వహణకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తగినంత సీటింగ్ సామర్థ్యం ఉండేలా చూడాలని, అలాగే సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత కోసం ప్రత్యేక



ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు, పరిశుభ్రత,టాయిలెట్ వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, పరీక్షా కేంద్రాల వద్ద శుభ్రత,ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ గని, కోఆర్డినేటర్ వెంకటేష్, ప్రిన్సిపాల్స్ రాములు,నందిని, సంబంధిత అధికారులు,పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# వేసవికి ముందే భానుడి భగభగ

## తరగతి గదిలో నీటి కుండ ఏర్పాట్లు



**గద్వాల్ రూరల్, మార్చి 4 (జనంసాక్షి) :** ఐజ మండలం ఉప్పల గ్రామంలో జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలోని తొమ్మిదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని శరీరంలోనీ నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు ఫిబ్రవరి 24 నుండి తమ తరగతి గదిలోనే నీటి కుండను ఏర్పాటు చేసుకొని ప్రతి పీరియడ్ అయిన వెంటనే నీటిని తాగుతున్నారు.ఈ తరగతిని ఆదర్శంగా చేసుకుని ఇతర తరగతులు కూడా నీటి కుండను ఏర్పాటు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.బలరాం సూచించారు.అధిక ఉష్ణోగ్రతలు నమోదైనందువల్ల ప్రతి స్కూల్ నందు తరగతుల గదులలో కూడా నీటి కుండలను అమలయ్యేలా చూడాలని జైపాల్ రెడ్డి,కృష్ణ గౌడ్ తెలిపారు.

# ప్రజావాణిలో 401 దరఖాస్తులు

- దరఖాస్థులు స్వీకరించిన చిన్నారెడ్డి



**మెదక్, మార్చి 4 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 60, విద్యుత్ శాఖకు సంబంధించి 38, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 40, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 216 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నా రెడ్డి దరఖాస్థులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబందిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఇంటర్మీడియేట్ పరీక్షలను మంచిగా రాయాలి
- పదవతరగతి స్టూడెంట్స్ పై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని చివ్వెంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బందికి సూచించారు.స్టాప్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.ఇంటర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ నేటి నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో



భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు.మెనూ ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వారిని ప్రోత్సహించాలని,జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత,టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువ పురస్కారానికి కల్వకుర్తివాసి శివకుమార్ ఎంపిక

- సేవా కార్యక్రమాల, రైతుల కోసం చేస్తున్న కృషికి ప్రత్యేక గుర్తింపు

**కల్వకుర్తి, మార్చి 4 (జనం సాక్షి) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన గుడ్లనరం శివ కుమార్ నేషనల్ యూత్ అవార్డు కు ఎంపికయ్యారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందించే ఈ అవార్డును ఈ నెల ఢిల్లీలో జరిగే జాతీయ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ఢిల్లీలో శివ కుమార్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా ఈ అవార్డును అందజేయనున్నారు. శివ కుమార్ చిన్న వయసు నుంచే దాదాపుగా నేటికీ 13సం గా స్వామివివేకానంద



సేవా బృందం పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలు, అవయవధానం చేసి ఆదర్శంగా నిలిచినా తీరు రైతుల కొసం సోషల్ మీడియా ద్వారా చేస్తున్న కృషికి ఈ అవార్డు లభించింది అని తెలిపారు. శివ కుమార్ మాట్లాడుతూ నేషనల్ యూత్ అవార్డును ఆదర్శంగా భావించి రానున్న రోజుల్లో సమాజంలో యువతకు ఆదర్శంగా పేద ప్రజలకు అండగా,పర్యావరణ పరిరక్షణ పై కేంద్ర ప్రభుత్వ కార్యక్రమలు ప్రజల్లోకి తీసుకెళ్లి మరిన్ని మంచి పనులు చేస్తానని తెలిపారు. శివ కుమార్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల కుటుంబ సభ్యులు పలువురు అభినందిస్తున్నారు.

# చిట్యాల గ్రామాన్ని విలీనం చేయొద్దు

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

**వనపర్తి టౌన్, మార్చి 4 (జనంసాక్షి) :** వనపర్తి మండలం చిట్యాల గ్రామాన్ని వనపర్తి మునిసిపాలిటీలో విలీనం చేయకూడదని కోరుతూ మంగళవారం గ్రామ నాయకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే



తూడి మేఘారెడ్డి కి వినతిపత్రాన్ని సమర్పించారు.అందుకు సనుకులంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి సూచించినట్లు వారు పేర్కొన్నారు.

# రాజీమార్గమే.. రాజమార్గం..

- ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్
- ఆవేశం కొద్ది పెట్టుకున్న కేసులను రాజీ చేసుకోవాలి
- లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- సీనియర్ సివిల్ జడ్జి కమ్ దేవరకొండ మండల
- న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ కే.అనిత

**దేవరకొండ, మార్చి 4 (జనం సాక్షి) :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, అందుకు రాజీమార్గమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జి కమ్,దేవరకొండ మండల న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ కే.అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె వి ఎస్ హరీష్ బాబు అన్నారు. జాతీయ లోక్ అధాలత్ను సద్వియోగం చేసుకోవాలని అన్నారు.ఈనెల 8వ తారీకు స్థానిక దేవరకొండ కోర్టులో సర్కిల్ పరిధిలో బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు భూ తగాద, అక్రమ మద్యం, అమ్మకం, పేకాట మరియు దొంగతనాల కేసులు, రోడ్డు ప్రమాద, కుటుంబ తగదాలతో, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల గొడవలతో పాటు ట్రాఫిక్ కేసులను సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు మరియు వివిధ కేసులలో రాజీమార్గంలో పరిక్షించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య,అన్నదమ్ముల మధ్య జరిగిన అభివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసముండేవారు కేసులతో గొడవలు పెట్టుకోవద్దని, పంథాలకు పోకుండా రాజీమార్గం ఉత్తమమైందని, రాజీమార్గం ద్వారా సఖ్యతగా



ఉండాలని జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమ్కెన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. న్యాయవాదులు, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు కలసి కట్టుగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్టు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని వారు సూచించారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 16948 మంది విద్యార్థులు
- పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి వేబెక్స్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాల్ ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 16948 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేటి నుంచి ప్రారంభమై ఈ 25వ తేదీ వరకు జరుగుతాయన్నారు.విద్యార్థులు ఉదయం 7.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు రావాలని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సమయపాలన పాటించాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించకూడదని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ప్రథమ సంవత్సరంలో 8640 మంది, ద్వితీయ సంవత్సరంలో 8308 మంది మొత్తం 16948 మంది హాజరవుతున్నారని తెలిపారు. 850మంది ఇన్విజిలేటర్లు, 32 మంది సీఎస్, డీఓలు, మాస్ కాపియింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ 2, సిట్టింగ్ స్క్వాడ్లను 2 బృందాలు నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 భారతీయ నాగరిక్ సురక్షా న్యాయసేవ సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యులేటర్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని తెలిపారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని అందరికి బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బాలునాయక్, డిఎంహెచ్వో డాక్టర్ కోటాచలం, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 31 వరకు ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోగలరు

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్




**గద్వాల నడిగడ్డ, మార్చి 4 (జనంసాక్షి) :** ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31వ తేదీ లోపు పేమెంట్ చేసుకున్నట్లయితే ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేటు సౌకర్యాన్ని వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ వెల్లడించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులకు, ఎల్టిపిలతో, డాక్యుమెంట్ రైటర్లతో, లేఅవుట్ డెవలపెరిలీతో ప్లాట్ల క్రమబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాన్ లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు 25 శాతం రిబేటు సదుపాయం కల్పించినందున, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.2020 ఆగస్టు 26వ తేదీ లోపు దాఖలైన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు మాత్రమే ఇదివరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు, 2020 కంటే ముందు డెవలపర్లు లేఔట్ చేసి అందులో కనీసం పది శాతం ప్లాట్లు అమ్మినట్లయితే అట్టి లేఔట్లలో కూడా దరఖాస్తు చేసుకుంటే అన్నింటిని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మార్చి 31 లోపు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ క్రింద 46 వేల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ఇందులో 162 మంది మాత్రమే ఫీస్ కట్టడం జరిగిందన్నారు. మిగతావారు కూడా క్రమబద్ధీకరణ కొరకు డబ్బులు కట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని డాక్యుమెంట్ రైటర్లను ఆయన సూచించారు. డబ్బులు చెల్లించిన వారికి వారం రోజులలో రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే డబ్బులతో లేఅవుట్లకు రోడ్లు విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. నాన్ లే-అవుట్ ప్లాట్లు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎల్ టి పి లకు, లేఅవుట్ డెవలపర్లకు, డాక్యుమెంట్ రైటర్లకు ఉన్న మన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, ఎల్ టి పి లు, సబ్-రిజిస్టార్ లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** నేటి నుండి నుండి ఈ నెల 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమికుడివద్దని ఉండవద్దని అన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,పరీక్షా సమయంకు ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలని అన్నారు.రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్ లో ఉంచుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తీసుకురావద్దని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని, అవకతవకలకు పాల్పడవదద్దని కోరారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలిపారు.

# 108 వాహనంలో ప్రసవం..

- తల్లి, బిడ్డ క్షేమం



**న్యాల్కల్, మార్చి 4 (జనం సాక్షి) :** 108 వాహనంలో ఓ గర్భిణి ప్రసవించిన ఘటన న్యాల్ కల్ మండలం, రామతీర్థం గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. 108 ఆరోగ్య సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రామతీర్థం గ్రామానికి చెందిన ఓ గర్భిణి తీవ్రమైన పురిటి నొప్పులతో సతమతమవుతుంటే.. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాహన సిబ్బంది ఘటన స్థలికి చేరుకుని గర్భిణీని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా రామతీర్థం గ్రామ శివారులోనే ప్రసవించింది. ఈఎంటి విజయకుమార్, పైలెట్ యాదులిద్దరూ.. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సూచనల మేరకు 108 వాహనంలోనే సుఖప్రసవం చేయడంతో ఆడ శిశువు జన్మించింది. అనంతరం తల్లి, బిడ్డను న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అవసరమైన చికిత్సలు చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతుల సంక్షేమం కోసం బీకేఎస్ పోరాటం



**శామీర్‌పేట, మార్చి 4 (జనం సాక్షి) :** రైతుల సంక్షేమం కోసం బికెఎస్ (భారతీయ కిసాన్ సంఘ్) పోరాటం చేస్తున్నాడని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం బికెఎస్ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శామీర్ పేటలో భగవాన్ బలరామ్ విగ్రహానికి పూలమాల వేసి బికెఎస్ పథాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1974లో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావించిందని తెలిపారు. మన రాష్ట్రంలో 1979 నుంచి రైతుల సమస్యలపై కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతుల కోసం అనేక సమస్యలపై బికెఎస్ పోరాడుతూ వస్తుందని చెప్పారు. ప్రతి రైతు కూడా బికెఎస్ లో సభ్యత్వం తీసుకోవాలని రైతులందరం సమిష్టిగా ఉంటే ఇంకా అనేక సమస్యలను అధిగమించవచ్చని ఆయన పేర్కొన్నారు. శామీర్ పేటలో త్వరలో బికెఎస్ కమిటీ వెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బికెఎస్ రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సురేందర్ రెడ్డి, సొసైటీ వైస్ ఛైర్మెన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కే రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులను మన పిల్లలుగా భావించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కొండమల్లేపల్లి, మార్చి 4 (జనం సాక్షి) :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాలలో పరిశుభ్రత సరిగా లేదని, ప్రస్తుతం కిచెన్ తో పాటు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండడం, అలాగే బియ్యం నిల్వంచే చోట స్టాండ్లు ఏర్పాటు చేయడం, కొత్త స్టవ్‌లు, కూరగాయలకు స్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని అభినందించారు. వంటగదిని, డైనింగ్ ను, బియ్యం, కూరగాయలు నిల్వంచే ప్రదేశాలన్నింటిని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ 8వ తరగతి ఏ సెక్షన్ కి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిలతో ఇంగ్లీష్ మాథ్స్ పై వివిధ రకాల ప్రశ్నలను అడిగి జవాబులను రాబట్టారు. నాలెడ్జ్ స్పెల్లింగ్ తోపాటు, మ్యాథమెటిక్స్ లో అడిగిన అన్ని ప్రశ్నలకు విద్యార్తినిలు సరైన సమాధానాలు చెప్పడం పట్ల వారిని అభినందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని, అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని, అలాగే పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటిలాగే వంటగదని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వారివెంట డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎం. షౌరీలు, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.


# హైదరాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం

- బేగంపేట్ సర్కిల్ లో రూ. 59.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్ సిటీ, మార్చి 4 (జనంసాక్షి) :** నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని విధాల సహకారాన్ని అందిస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బేగంపేట్ సర్కిల్ లో రూ. 59.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఎంపి ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. మోండా మార్కెట్ డివిజన్ లో మూడు స్థలాల్లో రూ. 32.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 25.50 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు వేయడం, జీహెచ్ఎంసీ నర్సరీకి కార్బింగ్ అందించడం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 1.40 లక్షలతో జీహెచ్ఎంసీ పార్కు-2 కాంపౌండ్ వాల్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గత ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ప్రజా పాలన ప్రభుత్వం గత నాలుగు నెలల్లో జీహెచ్ఎంసీకి రూ. 700 కోట్లు నిధులు విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నగర ప్రజల తరఫున, జీహెచ్ఎంసీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో అభివృద్ధి పనులకు గాను ప్రతి జోన్ కు రూ. 25 కోట్లు చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దీపిక, డిప్యూటీ కమిషనర్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎస్సీ బాలికల సంక్షేమ హాస్టల్ లో సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ హాస్టల్ స్టూడెంట్స్ కొంతకాలం క్రితం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసి తమ హాస్టల్ కు ప్రహరి గోడ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పిన వెంటనే మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సువెన్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో అభివృద్ధి పనుల కింద సిఎస్ఆర్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.సువెన్ కంపెనీ చేస్తున్న స్వచ్ఛంద సేవలు అభినందనీయమని అన్నారు. చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హాస్టల్ లో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి లత, సువెన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ వెంకటరమణ, పిఆర్వో సైదులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, వేములకొండ పద్మ, జహీర్, ఎలిమినేట్ అభినయ్, అనంతుల యాదగిరి, కుంభం రాజేందర్, సిరివెళ్ల శబరినాథ్, పందిరి మల్లేష్, అబ్దుల్ రహీం, పంతంగి దశరథ, చెంచల నిఖిల్ నాయుడు, నర్సింగ్ మహేష్, దివ్య, సంజయ్,గద్దల చంద్రశేఖర్ శిరీష, ఆలేటి మాణిక్యం, హెచ్ డబ్ల్యుఓ వాణి జ్యోత్స్న, ఏఎస్ డబ్ల్యూ ఇందిరా, శ్రీదేవి, నిర్మల, వార్డు ఇంచార్జ్ నరేష్ పిళ్ళై, మద్దెబోయిన తిరుమలేష్, కృష్ణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల కోట, లింగంబావి స్టెప్‌వెల్‌ను పునరుద్ధరించాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మార్చి 4 (జనం సాక్షి) :** గద్వాల కోట, లింగంబావి స్టెప్‌వెల్‌ను పునరుద్ధరించి, సుందరీకరణకు చర్యలు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని గద్వాల కోట,లింగంబావి స్టెప్‌వెల్ ను అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గద్వాల కోటను పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయడానికి అవసరమైన మరమ్మతులు,శుభ్రత చర్యలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గద్వాల్ కోట, లింగమ్ బాయి స్టెప్‌వెల్ పునరుద్ధరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక, తయారుచేయాలని ఆర్కిటెక్ట్‌ను ఆదేశించారు. కట్టడాన్ని స్థిరంగా నిలిపేందుకు సరైన నిర్మాణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. లింగంబావి స్టెప్‌వెల్ పునరుద్ధరణలో భాగంగా ప్రదేశం ఆకర్షణీయంగా మారేందుకు ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని సూచించారు. రైలింగ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతను పెంచాలని, అలాగే రోజువారీ శుభ్రత, నీటి పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యలు పురాతన నీటి నిల్వ వ్యవస్థను రక్షించడంతో పాటు,శుభ్రతను పెంచి మంచి పర్యావరణాన్ని అందిస్తాయని అన్నారు.ఈ పునరుద్ధరణ పనులు ప్రాంతీయ వారసత్వ సంరక్షణ,నీటి వనరుల మెరుగుదల, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆర్కిటెక్ శ్రీలేక, వర్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థ బాగు కోసమే పోలీస్ శాఖ



**పాపన్నపేట, మార్చి 4 (జనంసాక్షి) :** వ్యవస్థ బాగు కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట ఠాణా ప్రెస్ మీట్ లో మాట్లాడారు.బంగారు మంగళసూత్రలను దొంగిలించిన నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా ఏడుపాయల లోని పలు షెడ్ల లో భక్తులు నిద్రిస్తున్న సమయంలో మహిళాల మేడలో నుంచి బంగారు పుస్తేల తాడు అపహరణ చేసిన 7 గురు నిందితులను పట్టుకున్నామని ఎస్పీ తెలిపారు.ఐదు దొంగతనం కేసులు చేధించి,121 గ్రాముల బంగారు(మంగళసూత్రం) ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు లోని నేరస్తులు వడ్డే యాదయ్య, మక్కాని నవీన్, ఉప్పు సాయి కుమార్, అలకుంట నరేష్, మక్కని పవన్, వడ్డే శ్రీకాంత్, వడ్డే నర్సింలు ఉన్నట్లు వివరించారు. ఈకేసులో అరెస్టు అయిన ప్రతి ఒక్కరూ సంగారెడ్డి రూరల్, హత్నూర, కౌడిపల్లి, కొల్చారం, శంకరంపేట, అల్లాదుర్గ్, కొండాపూర్,పుల్కల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారని వీరి పై 13 కేసులు నమోదు అయినట్లు గుర్తించారు.చోరీలో ఉపయోగించిన TG15T 6099 ఆటోని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు చేధనలో పనిచేసిన పోలీస్ బృందానికి ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సిసిఎస్ ఇన్స్ పెక్టర్ రాజారెడ్డి,ఐటీ సెల్ సిబ్బంది,స్థానిక ఏఎస్ఐ సంగన్న,సిబ్బంది ఉన్నారు.

# అటకెక్కిన క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు

హైదరాబాద్ (జనంసాక్షి)



కాంగ్రెస్ సర్కార్ క్రిస్టియన్ ఆత్మ గౌరవ భవన నిర్మాణ పనులను అటకెక్కించిందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. క్రిస్టియన్లను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని దుయ్యబట్టారు. ఇవాళ ఉప్పల్ భగాయత్ లో నిర్మాణంలో ఉన్న క్రిస్టియన్ భవన్ ను క్రిస్టియన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు క్రిస్టియన్ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఉప్పల్ భగాయత్ లో 2 ఎకరాల స్థలం కేటాయించి రూ. 10 కోట్లు క్రిస్టియన్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి మంజూరు చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు భవన్ నిర్మాణ పనులు సాగడం లేదన్నారు. ఎక్కడ బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందనే అక్కసుతోనే నిర్మాణ పనులు ఆపివేశారని వివరించారు. వెంటనే నిధులు మంజూరు భవన నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ సర్కార్ కావాలనే మైనార్టీలను చిన్నచూపు చూస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అనే చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి నేడు కాంగ్రెస్ దున్నపోతు మీద వర్షం పడ్డట్లు ప్రవర్తిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించి, మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల వేళ మైనారిటీల సంక్షేమ బడ్జెట్ను రూ. 4,000 కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం 2024–25 సంవత్సరానికి రూ. 3,003 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. అందులోను ఇప్పటి వరకు కేవలం రూ. 750 కోట్లు మాత్రమే ఖర్చు చేసింద న్నారు. ఈ ఏడాది బడ్జెట్ లో మైనార్టీలకు రూ. 4వేల కోట్లు కేటాయి ంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ మైనార్టీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించడానికి సంవత్స రానికి 1,000 కోట్లు ఎందు కు ఇవ్వలేదన్నారు. అలాగే ఫాస్టర్లకు నెలకు రూ. 12 వేల గౌరవ వేతనం ఇస్తామని మత పెద్దలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన కులగణనలో కావాలనే క్రిస్టియన్ల జనాభా చూపించకుండా మోసం చేసిందన్నారు. క్రిస్టియన్ల జనాభా తెలంగాణలో లేనట్లు అసలు క్రిస్టియన్ శాతాన్నే చూపించలేదన్నారు. వెంటనే రీ సర్వే చేసి క్రిస్టియన్ల జనాభాను ప్రజల ముందు ఉంచాలన్నారు.

**14 నెలలుగా ఏమాత్రం ముందుకు సాగని పనులు**
**కులగణనలో క్రిస్టియన్ల జనాభా చూపకుండా అన్యాయం చేశారు**
**తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్**

# పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)



జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఈ నెల 05 నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలలో 8791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు.పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు.అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు .మంగళవారం జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో కమిషనర్ భోగిస్వర్ అధ్యక్షతన ఎల్ ఆర్ ఎస్ ఫీజు లో 25% రాయితీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కమిషనర్ ,టీపీఓ సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కాగా సదస్సులో పలువురు రియల్ వ్యాపారులు తమ తమ సందేహాలను ప్రస్తావించారు. వారి సందేహాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నివృత్తి చేశారు.ఈ సదస్సుకు టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఎల్ టీ పీలు, డాక్యుమెంట్ రైటర్లు, ప్లాటు యజమానులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలో ని ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ను, కాల్ సెంటర్ ను పరిశీలించారు.

# మిడ్ మానేర్ నుండి మల్కపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదలకు ఏర్పాట్లు

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 4 (జనంసాక్షి)



మిడ్ మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్లోకి నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం తెలిపారు.కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్, గేట్స్,అండర్ టన్నెల్,పంప్ హౌస్, మోటార్లు, కంట్రోల్ రూం, విద్యుత్ సరఫరా వ్యవస్థలను కలెక్టర్ తనిఖీ చేశారు. మల్కపేట రిజర్వాయర్లో ప్రస్తుతం నీటి నిల్వ ఎంత ఉందని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ని ఆరా తీయగా 0.75 టీఎంసీల నీరు ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని మిడ్ మానేర్ నుండి 0.5 టీఎంసీల నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నీరు మల్కపేట రిజర్వాయర్కు చేరుకోగానే దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు,సింగ సముద్రం చెరువుకు నీటిని తరలిస్తామన్నారు. ప్రాజెక్ట్ పరిధిలో పంటలు వేసిన రైతులు సాగు నీరు విషయమై ఎలాంటి ఆందోళన చెందవద్ద న్నారు. ప్రాజెక్ట్ లో నీటి నిలువలు ఉన్నాయ ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామ న్నారు. నీటి పారుదల శాఖ అధికారులు సైతం నిత్యం అందుబాటులో ఉంటూ అప్ర మత్తంగా ఉంటున్నారన్నారు. కలెక్టర్ వెంట ఈఈ కిషోర్, డీఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్,వినోద్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు

## అవినీతి అంటగట్టి బదనాం చేసిండ్లు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, (జనంసాక్షి)



ముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్డ్యాంను సందర్శించి చెక్డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్డ్యాం నిర్మిస్తే దానిపై రాద్దాంతం చేశారన్నారు. అయితే ఈనాడు అడవిసోమన్పల్లి మానేరుపై నిర్మించిన చెక్డ్యాంతో భూగర్బజలాలు పెరిగాయని, మత్స్యసం పదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయని ఆయన తెలిపారు. అడవిసోమన్పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని, 15 నెలల కాలాన్ని వృధా చేశారని ఆయన ఆరోపించారు.

# తిమ్మాపూర్ బీజేపీ శ్రేణుల గెలుపు సంబరాలు

టపాసులు కాల్చి విజయోత్సవ ర్యాలీ

కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనంసాక్షి)



: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలు దేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపు కున్నారు.మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ... ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయు లందరికీ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే మల్కా కొమురయ్య గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ విభాగాలకు, ముఖ్యంగా తపస్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పురపాలికలో

## రూ.45.11 కోట్ల వార్షిక అంచనా బడ్జెట్



వనపర్తి బ్యూరో మార్చి 04 (జనంసాక్షి)

2025–26 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పురపాలికలో రూ. 45.11 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు వేసిన అంచనా బడ్జెట్ ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆమోదించారు. ఇందులో మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు 15 వ. ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ నిధులు ఉన్నాయి. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన 2024–25 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2025–26 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అకౌంటెంట్ కృష్ణయ్య బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 26.36 కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించగా 2025 సవరించిన బడ్జెట్ విలువ రూ. 39.28 కోట్ల ఆదాయంగా పద్దులో చూపించారు. ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 11.67 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 45.11 కోట్ల ఆదాయం వివిధ మార్గాల ద్వారా సమకురనున్నట్లు అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్ గా

కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. పురపాలికలోని 33 వార్డుల అభివృద్ధి కొరకు దాదాపు 22.26 కోట్లు కేటాయించారు. అంటే ఒక్కో వార్డుకు దాదాపు 60 లక్షల వరకు ఖర్చు చేయనున్నారు. వీధి కుక్కల నియంత్రణ ఏ.బి.సి చేసేందుకు రూ.15 లక్షలు కొత్త బడ్జెట్ లో కేటాయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. అన్ని పురపాలికల్లో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, అదేవిధంగా కుళాయి బిల్లులు, ఎల్.ఆర్.ఎస్ చేయించడం పై పూర్తి దృష్టి పెట్టాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీ యాదయ్య వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు మున్సిపాలిటిల కమిషనర్లు సైతం పాల్గొన్నారు.

# స్పర్శ్ హస్పిస్ " సేవలు అభినందనీయం

ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి)





చివరి దశలో ఉన్న రోగులకు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించేందుకు ఖాజాగూడలోని "స్పర్శ్ హస్పిస్" కు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎలక్ట్రిక్ వాహనాలను అందజేశారు. ఈ వాహనాలను రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్.. దాతల సహకారంతో సమకూర్చింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ..ఎవరూ మరణాన్ని కోరుకోరు.. చివరి గడియల్లో ఉన్న వ్యక్తులు అనుభవించే మానసిక క్షోభ అంతా ఇంతా కాదు. అలాంటి వారిపై ప్రేమ, ఆప్యాయత ను చూపించడం ఒక మనిషిగా మన బాధ్యత అని అన్నారు. మీతో మేమున్నాం అనే భరోసాను కలిగించడం ఆవశ్యకం అన్నారు. ఒక ఆసుపత్రిని నడపాలంటేనే ఎంతో కష్టం.. అలాంటిది ఎన్నో సవాళ్లను ఎదుర్కొని చివరి ఘడియల్లో ఉన్న వారికి సేవలు అందిస్తున్న "స్పర్శ్ హస్పిస్ " సేవలు అభినందనీయం, అందరికీ స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. వీరికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రానికి ఉచితంగా నీటిని సరఫరా చేస్తాం.. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పాలియేటివ్ కేర్ పై సమాజంలో మరింత అవగాహన రావాలి.. ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. "స్పర్శ్ హ్యాస్పిస్" లాంటి కేంద్రాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు కావాలని సూచించారు. ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాలియేటివ్ కేర్ సేవలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తామన్నారు. పాలియేటివ్ కేర్ విభాగంలో సేవలు అందిస్తున్న డాక్టర్లు, ఇతర సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా.సంజీవ్ రెడ్డి, శాంతా బయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన జర్నలిస్టులు

## సమస్యలను పరిష్కరించాలని వినతి

చిగురుమామిడి, మార్చి 4 (జనం సాక్షి)

చిగురుమామిడి మండలంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి సమక్షంలో చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..చిగురుమామిడి మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుల కొరకు ఇంటి స్థలాలను కేటాయించాలని మంత్రిని కోరారు. మంత్రి పొన్నం స్పందిస్తూ..వర్కింగ్ జర్నలిస్టుల ఇంటి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఇక్కడ చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్, సభ్యులు వేల్పుల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ త్వరగా పునరావాసం కల్పించాలి


భూపాలపల్లి, మార్చి 4 (జనం సాక్షి):



భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలోభూపాలపల్లి ఆర్డీఓ ఎన్.రవి గడ్డిగానిపల్లి , కొండంపల్లి నివాసితులకు పునరావాసం (ఆర్, ఆర్ )సైట్ కి సంబందించిన భూసేకరణ పనుల పురోగతిని సింగరేణి అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డిగానిపల్లి , కొండంపల్లి భూసేకరణ పనులు త్వరగా చేసి ఈ ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలను అన్ని వసతులతో సిద్ధం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఓసి II ప్రాజెక్ట్ అధికారి టీ.వెంకటరామ రెడ్డి, డీజీఎం సివిల్ ఏ. రవికుమార్, డిజిఎం (ఈ, ఎం) అరుణ్ ప్రసాద్, ఎస్టేట్ అధికారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అధికార ప్రతినిధి పర్సనల్ మేనేజర్ కావూరు మారుతి ప్రకటన లో తెలియజేశారు.

# పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని (జనంసాక్షి) :



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన బండి విజయ్ ప్రసాద్ కు లక్ష ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. విజయ ప్రసాద్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి లక్ష రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
05 మార్చి 2025

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా...?

- టీచర్లపై డీఈవో ఆగ్రహం
- ఎస్ఓ శ్రీలతకు షోకాస్ నోటీస్
- టీచర్లు సిబ్బంది మధ్య సమన్వయ లోపం వల్ల సమస్యలు
- కేజీబీవీ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారిని
- మళ్లీ పునరావృత్తమైతే కఠినచర్యలు తప్పవు
- డీఈఓ రేణుక దేవి...!

**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 4 (జనం సాక్షి) :** సిబ్బంది అంత తమాషా చేస్తున్నారా చూస్తున్నారా. విద్యార్థుల భవిష్యత్తు మాటలాడుతున్నారా..ఏమి తమాషాగా ఉందా.. టీచర్లు సిబ్బంది సమన్వయ లోపం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్లో జరిగిన సంఘటనను గోప్యంగా ఉంచుతారా విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన వారికి షోకా స్ నోటీస్ జారీ చేస్తామని వికారాబాద్ విద్యాధికారి రేణుకా దేవి మండిపడ్డారు.కేజీబీవీ బాలికల పాఠశాల నవాబ్ పేటలో విద్యార్థులను ఎలుకలు కాటేసిన సంఘటన మంగళవారం విచారణ జరిపారు. నవాబ్ పేట్ కేజీబీవీ బాలికల పాఠశాలను



జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, జీసీడీసీ అధికారి శ్రీదేవి, ఎమ్మార్వో జయరాం,ఎంపీడీవో అనురాధ,ఎంఈఓ అబ్దుల్ రహమాన్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సంఘటనపై ఉపాధ్యాయులను కలిసి ఆరా తీశారు.విద్యార్థులకు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు పడుకునే గదులను, వంటగది, తదితర వాటిని పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణ వెనుక భాగంలో ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లలో తొలగించాలని ఎస్ఓ శ్రీలతకి సూచించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులలో ఎలుకలు కరిచిన విషయం తమకు సోమవారం తెలిసిందని,విషయం తెలియడంతో మంగళవారం పాఠశాలలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయం అధికారుల దృష్టికి,తమ దృష్టికి తీసుకురాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఎలుకలు కరిచి విషయంలో అలసత్వం వహించిన ఎస్ఓకి షో కాస్ నోటీస్ జారీ చేస్తున్నట్టు తెలిపారు.ప్రస్తుతం పిల్లల ఆరోగ్యం బాగానే ఉందని,ఎలుక కరిచిన విషయంలో పిల్లలకు చికిత్స అందిస్తున్నామని, తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పాఠశాలలో మళ్లీ ఇలాంటి ఘటన పునరావృత్తమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని ఉపాధ్యాయులను హెచ్చరించారు. దీనికంతటికి కారణం కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య సమన్వయం లేదనే వినికిడి వినిపిస్తోంది. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, కిటికీలకు సంబంధించినటువంటి జలీలు మొదలైనవి ఏర్పాటు చేయాలని జిసిడిఓ అధికారి శ్రీదేవిని డీఈవో రేణుకా దేవి ఆదేశించారు.ఈ తనిఖీలో ఎఎంసి చైర్మన్ రాథో గీత సింగ్,వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి,డైరెక్టర్స్ ఖదీర్, నర్సింహారెడ్డి,తదితరులు ఉన్నారు.

# బీజేపీ నాయకుల గూండాగిరి



- సెటిల్‌మెంట్లలో తలమునకలు
- వృద్ధ దంపతుల పై ముష్టి ఘాతాలు..?
- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శిపై మానుకోట పోలీస్ స్టేషన్లో కేసు

**మహబూబాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** బిజేపి పార్టీ అధికారంలోకి రాకముందే రౌడీయిజం, గూండాయిజానికి పాల్పడుతున్నారు కొందరు నాయకులు చేస్తారు. ఇప్పటికే బిజేపి పార్టీ అధికారంలోకి వస్తే కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుందని వ్యాపార వర్గాలు , పేద వర్గాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. కొందరు బిజేపి నాయకులు సెటిల్మెంట్లు చేయడం కోసం వృద్ధులు, పిల్లలు అనే తేడా లేకుండా దాడులకు తెగబడుతున్నారు. ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ కావాలని కలలు కంటున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మహబూబ్ బాద్ లో వృద్ధ దంపతులపై దాడికి తెగబడ్డాడు. మహబూబ్ బాద్ హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న గార్లపాటి సింగారెడ్డి అపార్ట్ మెంట్ నిర్మాణం కోసం కొంత మొత్తం శివారెడ్డి అనే బిల్డర్ కు ఇచ్చారు. శివారెడ్డి నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో ఈ విషయమై పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే వృద్ధ దంపతులు ఏకాంతంగా ఉండే సమయంలో వారిపై దాడి చేసి డబ్బులు వసూలు చేసేందుకు ఖమ్మం జిల్లా బిజేపి నాయకులు నున్నా రవికుమార్, మరికొంత మంది వెళ్లారు. ఆదివారం సాయంకాలం వెళ్లి సింగారెడ్డి దంపతుల పై ముష్టిఘాతాలతో దాడి చేసారు. మహబూబ్ బాద్ వన్ టౌన్ లో బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలిసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. మహబూబాబాద్ లో వృద్ధ దంపతులపై జరిగిన దాడి విషయాన్ని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

## విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** నేటి నుండి నుండి ఈ నెల 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమికుడివద్దని ఉండవద్దని అన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,పరీక్షా సమయంకు ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలని అన్నారు.రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్ లో ఉంచుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తీసుకురావద్దని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని, అవకతవకలకు పాల్పడవదద్దని కోరారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇప్పించండి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 4 (జనం సాక్షి) :** సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచులు ప్రజా భవన్ ముందు, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర ఇంచార్జ్ గాందేయవాది ఓ మీనాక్షమ్మ మా సర్పంచ్ల గోడు వినిపించుకొని ప్రభుత్వం ద్వారా మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించండి అని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసినం అప్పు ఇచ్చిన వారితో వేధింపులకు గురై కొంతమంది సూసైడ్ చేసుకున్నారని అన్నారు. కొంతమంది చచ్చే కాలం ఉంది రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్లు అయోమయానికి గురవుతూ చాలా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చిన్నాభిన్నమైనాయని, నేటి వరకు సర్పంచ్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, మా పదవి కాలం పూర్తయి సంవత్సరం దాటిన మాపట్ల నిర్లక్ష్యం జరుగుతుందని ఎంపీడీవో మొదలుకొని గవర్నర్ వరకు అదేవిధంగా ఎమ్మెల్యే లు మంత్రులు, ముఖ్యమంత్రి వరకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, శాంతియుత మార్గంలో అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం మా పట్ల జాలి దయ చూపడం లేదు మీరైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రితో మాట్లాడి మా బాధను ఆలకించి మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించి సర్పంచుల ఆత్మహత్యల నుండి కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర ఇంచార్జ్ ను మీడియా ద్వారా ప్రాధేయ పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కేశబోయిన మల్లయ్య, మేడబోయిన గణేష్, జేఏసీ నాయకులు పక్కిర బీరప్ప, నిర్మల్ జిల్లా అధ్యక్షులు వినోద్, అంజయ్య గౌడ్, బొట్ల రవీందర్, మన్నె పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**షాద్‌నగర్, మార్చి 4 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కమ్మదనం పరిధిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ గురుకుల వసతి గృహాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహంలోని వంటగదిని పరిశీలించి బియ్యము కూరగాయలు పప్పు దినుసులు వంట నూనె సరుకుల నాణ్యతను పరిశీలించారు వంటగదిలో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు



భోజనాన్ని తయారు చేసే సరుకులు కూరగాయలను తనిఖీలు చేసి పరిశీలించారు ప్రభుత్వము విద్యార్థుల కోసం వేల రూపాయల ఖర్చు చేస్తుందని నాణ్యత పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు కలెక్టర్ వెంట షాద్ నగర్ ఆర్డిఓ సరిత ఫరూక్ నగర్ మండల తాహాశిల్దార్ పార్థసారథి ప్రిన్సిపల్ విద్యుల్లత తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఐవిఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా కోటగిరి శ్రీధర్



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో, ఆదివారం తెలంగాణ ఐవిఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా, కోటగిరి శ్రీధర్‌ను మూడేళ్ల పాటు నియమిస్తున్నట్లు, కో కన్వీనర్స్‌గా బాదం జగదీష్ హేమంత్ ప్రవీణ్‌ని నియమిస్తూ ఐవిఎఫ్ న్యూఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవిఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. శ్రీధర్ అడ్వకేట్ గా 20 సంవత్సరాలు పేదలకు, బడుగు వర్గాలకు చేసిన కృషికి ఫలితంగా గుర్తింపుగా, ఈ పదవిని ఇస్తున్నట్లు వారు తెలిపారు.

## సమాజసేవే లక్ష్యంగా రోటరీ క్లబ్‌లు

- రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ పిల్లని

**సదాశివపేట, మార్చి 4 (జనం సాక్షి) :** సమాజ సేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ పనిచేస్తున్నాయని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ పిల్లని పేర్కొన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో రోటరీ క్లబ్ నూతన శాఖను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ



క్లబ్ మొయినాబాద్ ప్రధాన కార్యదర్శి డింపుల్ అగర్వాల్, అధ్యక్షుడు చిరంజీవి సలూజ, డిస్టిక్ గవర్నర్ ఉదయ్ పిలాని, రాంప్రసాద్ ,శరత్ చౌదరి, రాజశేఖర్ హాజరై. రోటరీ క్లబ్ సదాశివపేట శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షునిగా ప్రభు, ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ప్రవీణ్ కుమార్, మెంబర్షిప్ షేర్ చీల మల్లన్న, ఫౌండేషన్ చైర్ వినోద్ కుమార్, సర్వీస్ ప్రాజెక్ట్ డాక్టర్ చంద్రశేఖర్ , సభ్యులుగా రాజకుమారి ముద్ర, పురం రాజీని, శరత్చంద్ర, అన్నపూర్ణ, రాజు, నరేందర్, నాగరాజు, డాక్టర్ మాలతి లత, డాక్టర్ రామకృష్ణ, కృపాకర్, రామకృష్ణారెడ్డి, రచన్న లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ ఉదయ్ పిల్లాని మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలో ఒకటన్నారు. గతంలో మొయినాబాద్ బ్రాంచ్ రోటరీ క్లబ్ ద్వారా సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో మూడు లక్షల రూపాయలతో మరుగుదొడ్లను నిర్మించి ప్రారంభించామని తెలిపారు. రోటరీ క్లబ్ సదాశివపేట ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి సుమారు 50 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. రోటరీ క్లబ్ ఇలాంటి మరెన్నో స్వచ్ఛంద సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 4 (జనం సాక్షి) :** సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ప్రస్తుత వేసవి కాలంలో రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా... నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు అందుకు అధికారుల బృందం ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసిందని విద్యుత్తు శాఖ మెదక్ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ యు.బాలస్వామి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా...రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పక్కా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్కు సంబంధించి మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి ఇప్పటికే అన్ని రకాల ఆదేశాలు జారీ చేయగా అందుకు అనుగుణంగా వారు సైతం ప్రణాళిక బద్దంగా వారి విధులను



నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, పీటీఆర్లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. దీంతో పాటు జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్ కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. సమావేశంలో మెదక్ విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెండెంట్ శంకర్తో పాటు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (డీఈలు) చాంద్పాషా, గరుత్మంతరాజు, శ్రీనివాసరావు, ఏడీఈలు మోహన్బాబు, ఆయా మండలాల ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, మార్చి 4 (జనంసాక్షి) :** వ్యవసాయ రంగం, రైతుల పట్ల ఏ మాత్రం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి దుయ్యబట్టారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.2లక్షల లోపు రుణ మాఫీ అర్హులందరికి చేయలేదని, వానాకాలం రేతు భరోసా పూర్తిగా ఎగబెట్టడమే కాకుండా యాసంగి పంట పెట్టుబడి విడుదల కావడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని చెప్పి వారికి మోసం చేసిందని, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం నామ మాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు భీమా కోసం రెండో విడత ప్రీమియం రూ.750 కోట్ల చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగులో ఉందన్నారు.440కి పైగా రైతులు 15 నెలల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతుభీమా ప్రీమియం చెల్లించరు,మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభయ హస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదు. అసైన్డ్ పోడు భూములకు పట్టాభూములతో



సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదు.ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతుభరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది, మూడెకరాల వరకు రైతుభరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే ,మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాల్సి ఉందని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు ఇందులో ఏది నిజమో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరంటు లేక రైతుల పొలాలు ఎందుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారని, యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి దాని మీద సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని దెప్పి పొడిచారు.రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారని అన్నారు.ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారని అన్నారు.మరి నీటికి, కరంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లని అన్నారు. ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు, ఇరిగేషన్, వ్యవసాయ, విద్యుత్ శాఖా మంత్రులు ధైర్యం ఉంటే పంటలు ఎండుతున్న రైతుల పొలాల వద్దకు వెళ్లి రైతులను కలవాలని సవాల్ విసిరారు.ధైర్యం ఉంటే రాష్ట్రంలో ఎక్కడా పంటలు ఎండడం లేదని ప్రభుత్వం ప్రకటించాలని,రోజూ అబద్దాలతో కూడిన రాజకీయాలు చేయడం తప్ప ప్రభుత్వానిక ఏమీ పట్టడం లేదని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో 50 నుండి 60 శాతం ఉండే రైతులు, రైతుకూలీలు, దాని అనుబంధ రకాల ప్రజలు జీవించే వ్యవసాయరంగం గురించి పట్టించుకోకుంటే, ఈ ప్రభుత్వం దేని కోసం పని చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరంటు, సాగునీటి కష్టాల కారణంగా రైతుభరోసా ఇవ్వని కారణంగా రైతులు రాష్ట్రంలో ఆందోళనలో ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## సుద్దకల్ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**కల్వకుర్తి, మార్చి 4 (జనంసాక్షి) :** కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గృహంలో కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నిటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగార్జున గౌడ్,శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లింగమయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, కాశిరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐపీఓకు టాటా గ్రూప్ సిద్ధం




దేశంలో మరో పెద్ద ఐపీఓ సిద్ధమవుతోంది. టాటా గ్రూప్నకు చెందిన టాటా క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఇటీవల ఐపీఓ కోసం బోర్డు నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఈనేపథ్యంలో కంపెనీ మార్కెట్ విలువ 11 బిలియన్ డాలర్లుగా లెక్క గట్టింది.

టాటా క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూ ద్వారా దాదాపు 2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.17 వేల కోట్లు) వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఐపీఓలో భాగంగా 23 కోట్ల తాజా షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మరికొన్ని షేర్లు జారీ చేయనుంది. ఐపీఓకు సంబంధించిన పూర్తి వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న నేపథ్యంలో త్వరలోనే పూర్తి వివరాల్ని ప్రకటించే అవకాశం ఉంది. టాటా టెక్నాలజీస్ బంపర్ లిస్టింగ్ తర్వాత ఈ గ్రూప్ నుంచి రానున్న మరో అతిపెద్ద ఐపీఓ కావడంతో మదుపర్లలో ఆసక్తి నెలకొంది. టాటా క్యాపిటల్ను నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. ఎన్బీఎఫ్సీలుగా ఉన్న సంస్థ షేర్లు మూడేళ్లలోపు లిస్ట్ చేయడం తప్పనిసరి. అంటే 2025 సెప్టెంబర్ లోపు కంపెనీ షేర్లు మార్కెట్లో లిస్ట్ కావాల్సిఉంది. దీంతో టాటా క్యాపిటల్ సంస్థ.. ఐపీఓకు సన్నాహాలు మొదలు పెట్టింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి 2023లో టాటా టెక్నాలజీస్ ఐపీఓకు వచ్చింది. తర్వాత ఆ గ్రూప్ నుంచి వస్తున్న మరో సంస్థ ఇదే.

# ఐటీ అధికారులకు 'కొత్త' అధికారాలు

**ఇకపై సోషల్ మీడియా ఖాతాలు, ఇ-మెయిల్స్ చూడొచ్చు!**




ఆదాయపు పన్ను విభాగం అధికారులకు కొత్త అధికారాలు దఖలు పడనున్నాయి. ఇకపై వ్యక్తుల సోషల్మీడియా ఖాతాలు, ఇ-మెయిల్స్, ఆన్లైన్లో చేసిన పెట్టుబడులు, ట్రేడింగ్ అకౌంట్ల వివరాలను సైతం వారు కోరొచ్చు. పన్ను ఎగవేతకు పాల్పడడం లేదా ఆదాయానికి మించి ఆస్తులు, నగదు, బంగారం కలిగి ఉన్నట్లు గుర్తిస్తే మీ ఖాతాలన్నింటినీ వారు తనిఖీ చేయొచ్చు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న ఆదాయ పు పన్ను బిల్లులో దీనికి సంబంధించిన నిబంధనలను పొందుపరిచారు. ఆయా నిబంధనలు ఐటీ అధికారులకు కొత్త అధికారాలను కట్టబెట్టనున్నాయి.

ప్రస్తుతం అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం ఇన్కమ్ట్యాక్స్ అధికారులకు కొన్ని పరిమిత అధికారాలు మాత్రమే ఉన్నాయి. ఎవరైనా ఆదాయపు పన్ను ఎగవేతకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం ఉంటే సోదాలు, తనిఖీలు నిర్వహిస్తారు. లావాదేవీలకు సంబంధించిన ఏవైనా డాక్యుమెంట్లు, ఆర్థిక వివరాలకు సంబంధించిన పత్రాలను దాచిపెట్టినట్లు అనుమానం వస్తే డోర్లు, లాకర్లు పగలగొట్టే అధికారం ఐటీ అధికారులకు ఉంది.

అయితే, కొత్త ఆదాయపు పన్నుకు సంబంధించిన బిల్లులో మరిన్ని కొత్త అధికారాలు చేర్చారు. ఇకపై వ్యక్తుల వర్చువల్ డిజిటల్ సిస్టమ్ లేదా కంప్యూటర్ సిస్టమ్లోకి చొచ్చుకెళ్లే అధికారం కూడా కల్పిస్తోంది. డిజిటల్ యుగానికి తగ్గట్టు ఈ నిబంధనలు రూపొందించడం గమనార్హం. దీని ప్రకారం.. ఆదాయపు పన్ను ఎగవేతకు సంబంధించి సమాచారం ఉంటే అధికారులు సంబంధిత వ్యక్తి ఇ-మెయిల్స్, బ్యాంక్ ఖాతాలు, ట్రేడింగ్ ఖాతాలు, సోషల్మీడియా యాక్టివిటీపై ఆరా తీయొచ్చు.

పార్లమెంట్ ఆమోదం పొందితే 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి రానుంది. అయితే, ఆదాయపు పన్ను బిల్లులోని మార్పులు ట్యాక్స్ ఎగవేతను అడ్డుకోగలుగుతాయా? లేదంటే ప్రైవసీపై ఆందోళనలు లేవనెత్తుతాయా? అన్నది చూడాలి.

నెక్ గుడ్ల ధరలు | ఫామ్గేట్ | డజన్
హైదరాబాద్ ₹ 410 ₹ 49.2
వరంగల్ ₹ 412 ₹49.4

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్
₹85,670 (24 క్యారెట్లు)
₹78,531 (22 క్యారెట్లు)

చెన్నై
₹78,641 (22 క్యారెట్లు)
₹85,790 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹96,100


## ఉద్యోగి చేసిన తప్పిదం...

**బ్యాంకు నుంచి 6 బిలియన్ డాలర్లు బదిలీ**

ఒక బ్యాంకు ఉద్యోగి చేసిన తప్పిదం వల్ల ఏకంగా ఆరు బిలియన్ డాలర్లు అదే బ్యాంకుకు చెందిన ఖాతాదారు ఖాతాలోకి ట్రాన్స్ఫర్ అయ్యాయి. సిటీ గ్రూప్లో చోటు చేసుకొన్న ఈ ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఇంతకీ ఏం జరిగిందంటే..? బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్న ఉద్యోగి.. నగదు బదిలీ ప్రక్రియ చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. అంతకు ముందు కాపీ చేసిన ఖాతాదారుడి అకౌంట్ నంబరును నగదు కాలమ్లో పేస్ట్ చేశారు. దీంతో బ్యాంకు నుంచి ఆరు బిలియన్ డాలర్లు (రూ.52 వేల కోట్లు) బదిలీ అయ్యాయి. మరుసటి రోజు ఈ తప్పిదాన్ని బ్యాంకు ఉన్నతాధికారులు గుర్తించి సరిచేశారు. గతేడాది ఏప్రిల్లో చోటు చేసుకున్న ఈ ఘటన.. తాజాగా వెలుగులోకి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. అదే నెలలో బ్యాంకులో మరో తప్పిదం జరిగింది. మరో క్లయింట్ ఖాతాలోకి భారీ మొత్తంలో డబ్బు ట్రాన్స్ఫర్ అయింది. 90 నిమిషాల్లో దీన్ని గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సమస్య గురించి బ్యాంకు రెగ్యులేటర్లకు తెలియజేసినట్లు కథనం పేర్కొంది. తమ బ్యాంకులో జరిగిన ఈ తప్పిదాలపై సిటీగ్రూప్ స్పందించింది. "బదిలీ ప్రక్రియలో జరిగిన తప్పిదాన్ని వెంటనే గుర్తించి పరిష్కరించాం. దీని వల్ల ఖాతాదారులకు ఎలాంటి నష్టం జరగలేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. ఆటోమేషన్ను మెరుగుపరిచాం" అని ఒక ప్రకటనలో పేర్కొంది.

# వరుసగా నష్టాల్లోకి స్టాక్ మార్కెట్లు



అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల నడుమ స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటు న్నాయి. దీంతో మదుపర్లలో భయందోళనలు నెలకొన్నాయి. మరోవైపు మార్కెట్ ట్రెండ్స్ నిపుణులు తమ అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడిస్తున్నారు. అనేక చర్చలు జరుపుతున్నారు. ఈనేపథ్యంలో నిఫ్టీని బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్తో పోల్చారు ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా. "అబ్ ఇండియా కరేగా గ్రో" పేరిట తాజాగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మదుపర్లకు కొన్ని సూచనలు చేశారు.

"నిఫ్టీ బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ లాంటిది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తిరిగి పుంజుకుంటుంది. ఎదురుదెబ్బలు తిని కోలుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి" అని రాధికా గుప్తా అన్నా రు. మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనైన సమయంలో మదుపరులు ఓపికగా ఉండాలని సూచించారు. మార్కెట్ క్రాష్కు భయపడ కుండా, దాన్ని పెట్టుబడి అవకాశాలుగా చూడాలన్నారు. దీర్ఘకాల వృద్ధికి అవకాశాలుగా మార్చుకొని పోర్ట్ఫోలియోని సర్దుబాటు చేసుకోవాలన్నారు.

సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్తా అన్నారు. సిప్ లు ఆపొద్దని, వాటిని వాయిదా వేయడం దీర్ఘకాలిక సంపద వృద్ధిని దెబ్బతీస్తుందన్నారు. పెట్టుబడిలో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాలని రాధికా అన్నారు. దీర్ఘకాలిక సంపదను పెంచుకోవడానికి బంగారం ఈటీఎఫ్, బాండ్లు, డిజిటల్ బంగారం.. లాంటి ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టాలని ఆమె ప్రోత్సహించారు.

గతేడాది సెప్టెంబర్లో 85.478.25 వద్ద గరిష్ఠ స్థాయికి చేరుకున్న సెన్సెక్స్ ఇప్పటివరకు దాదాపు 12 శాతం పైగా కుంగింది. సెప్టెంబర్లో గరిష్ఠ స్థాయికి చేరినప్పటి నుంచి నిఫ్టీ గత 29 సంవత్సరాల్లో అత్యధిక నష్టాలను నమోదు చేసింది. దాదాపు రూ.90లక్షల కోట్ల పెట్టుబడిదారుల సంపద తుడిచిపెట్టుకుపోయింది. విదేశీ పెట్టుబడిదారుల క్రమంగా తమ నిధుల్ని మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం, డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ ఆర్థిక ఆందోళనలు.. వంటి అంశాలు స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయి.

## ఏఎండీ, సిస్కో, నోకియాతో జియో జట్టు

రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ జియో ప్లాట్ఫామ్ కోసం ప్రముఖ టెక్ కంపెనీలైన ఏఎండీ, సిస్కో, నోకియాతో జట్టు కట్టింది. నెట్వర్క్ సెక్యూరిటీని, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు టెక్నాలజీ ఖర్చును తగ్గించేందుకు టెలికాం ఏఐ ప్లాట్ఫామ్ను రూపొందించేందుకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. బార్సిలోనా వేదికగా జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ వేదికగా ఈ ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఆయా సంస్థలు సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి.

## కొనసాగిన నష్టాలు.. 73 వేల దిగువకు సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో మన మార్కెట్లూ అదే ధోరణిలో కదలాడాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 73వేల దిగువకు చేరింది. స్మాల్, మిడ్క్యాప్ స్టాక్స్ మాత్రం స్వల్పంగా లాభపడ్డాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను ముందుగా ప్రకటించినట్లే చైనా, మెక్సికో, కెనడాపై టారిఫ్ ను విధించడం మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీసింది. దీనికి ప్రతిగా కొన్ని అమెరికా ఉత్పత్తులపై చైనా సైతం సుంకాల విధించడం వాణిజ్య యుద్ధ భయాలకు ఆజ్యం పోసింది.

సెన్సెక్స్ ఉదయం 72,817.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,085.94) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,633.54 73,033.18 మధ్య కదలాడింది. చివరికి 96 పాయింట్ల నష్టంతో 72,989.93 వద్ద ముగిసింది. నిఫ్టీ 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 5 పైసలు మేర బలపడి 87.27గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జొమాటో, టీసీఎస్, అదానీ పోర్ట్స్, పవర్గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.58 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర మళ్లీ 2,900 మార్కు దాటి 2925 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# భారత్లో టెస్లా పరుగులు ఖాయం

**ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం**




**ముంబై, మార్చి 4 (జనంసాక్షి) :** ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గర గా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్లోకి ప్రవేశించడానికి సిద్ధమవు తున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్లో రెండవ షోరూమ్ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెలి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్లో ప్రారంభిం చాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన మార్కెట్లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది. టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# విసిల రాజీనామాలపై సభలో రగడ

- ఎవ్వరినీ బెదిరించాల్సిన అసవరం లేదు
- మండలిలో చర్చ సందర్భగా లోకేశ్ స్పష్టీకరణ
- ఆధారాలు చూపినా విచారణ లేదన్న బొత్స



**అమరావతి,మార్చి4(జనంసాక్షి) :**వీసీల రాజీనామా అంశంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 'రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాల్గి÷డ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాల్గి÷డ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

## లాలూ నావల్లే ఎదిగారు..

**పాట్నా:** బీహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మధ్య మంగళవారం తీవ్ర వాగ్వాదం జరిగింది. నితీష్ కుమార్ ప్రసంగిస్తుండగా తేజస్వి అడ్డుపడటం తో ఆయన ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తన వల్లే లాలూ ప్రసాద్ రాష్ట్ర రాజకీయాల్లో ఎదిగా రంటూ నితీష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించా రు. బీహార్లో ఇంతకుముందు ఏముంది? మీ తండ్రిని తయారు చేసింది నేను. ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయనను ప్రోత్సహించిందే నేను. సొంత కులానికి చెందిన వారే ఆయనను (లాలూ) వ్యతిరేకించేవారు. ఆయనను ఎందుకు సపోర్ట్గా నిలుస్తున్నారని నన్ను ప్రశ్నించేవారు. అయినప్పటికీ నేను ఆయనకు మద్దతిచ్చా" అని నితీష్ కుమార్ చెప్పారు. దీనికి మందు అసెంబ్లీలో తేజస్వి మాట్లాడుతూ, లాలూ ప్రసాద్ ప్రభుత్వ హయాం లో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడంతా లెక్కగా గారడీనేనని అన్నారు. ఆదాయం లేకున్నా బడ్జెట్ పెరుగుతూపోతో ందన్నారు. ఈ క్రమంలో ఎన్డీయే ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి నితీష్ మంగళవారం నాడు అసెంబ్లీలో మాట్లాడుతుండగా తేజస్వి ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు.

# సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం

**మంత్రి ధనంజయ్ ముండే రాజీనామా**



**ముంబై,మార్చి4(జనంసాక్షి) :**మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్కు పంపానని మీడియాకు తెలిపారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్ముఖ్ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్కు, మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను తాను సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధనంజయ్ మాట్లాడుతూ.. తనను మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్తే వెంటనే రాజీనామా చేస్తానన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం పోటీ

**బాబు, లోకేశ్లతో ఆశావహుల భేటీ**



**అమరావతి,మార్చి4(జనంసాక్షి):** ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఐదుస్థానాలకు అనేకులు పోటీ పడుతున్నారు. ఇందులో జనసేన నేత నాగబాబుకు ఓ సీటు ఖాయమని ప్రచారం సాగుతోంది. సిఎం చంద్రబాబుతో చర్చల సందర్భంగా పవన్ కళ్యాణ్కు బాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీల కోసం తెలుగు దేశం పార్టీలోని సీనియర్ నేతలంతా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ను కలిసేందుకు ఎమ్మెల్యే ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొడుతూ హంగామా చేస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబుతో కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఇస్తామనీ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంను కొమ్మాలపాటి భేటీ కావడం..చర్చ జరుగుతోంది. మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా.. జనసేన నుంచి నాగబాబు పేరు ఇప్పటికే ఫిక్స్ అయ్యింది. వంగవీటి మోహనరంగా పేరు కూడా ఎమ్మెల్సీగా ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురం టీడీపీ నేత ఎస్ వి ఎస్ వర్మకు కూడా ఎమ్మెల్సీ ఖాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. అంటే.. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. 4 స్థానాలకు అభ్యర్థుల పేర్లు అనధికారికంగా ఖరారయ్యాయి. మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడుకు మరోమారు ఎమ్మల్సీ ఇస్తారా అన్నది అనుమానంగా ఉంది. ఆయనకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. నామినేషన్ల స్వీకరణకు మార్చి 10 చివరి తేదీ. మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మార్చి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.



## సెబీ మాజీ చీఫ్ మాధవి పురి బచ్కు ఊరట

**ఎసిబి కోర్టు ఉత్తర్వులపై బాంబే హైకోర్టు స్టే**

**ముంబై,మార్చి4(జనంసాక్షి) :** సెబీమాజీ చీఫ్ మాధవి పురి బచ్కు బాంబే హైకోర్టు లో ఊరట లభించింది. తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులపై మాధవి పురి బచ్తో పాటు మరో అయిదుగురు ఉన్నతాధికారులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. నాలుగు వారాల పాటు కింది కోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ తాజాగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. పూర్తిస్థాయి పరిశీలన లేకుండా కింది కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇరువర్గాల వాదనలు పరిశీలించిన తర్వాత వాటిని నిలిపివేస్తున్నాం' అని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. స్టాక్ఎక్స్ఛేంజ్లో కంపెనీలను లిస్ట్ చేయడంలో పెద్దఎత్తున ఆర్థిక మోసం, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకు చెందిన జర్నలిస్ట్ సపన్ శ్రీవాత్సవ దాఖలు చేసిన పిటిషన్పై ప్రత్యేక న్యాయమూర్తి ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మాధవి పురి బచ్తో సహా ఐదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఆదేశాలు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా మాధవి పురి బచ్ పలు వివాదాల్లో చిక్కుకున్నారు. అదానీ గ్రూప్నకు చెందిన ఆఫ్షోర్ కంపెనీల్లో మాధవి పెట్టుబడులు పెట్టారని గతేడాది ఆగస్టులో హిండెన్బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. ఇందులో తన భర్త ధావల్ బచ్కు కూడా పెట్టుబడులు ఉన్నాయని పేర్కొనడం చర్చకు దారితీసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలే అంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

## తిరుమలలో మరోమారు చిరుత సంచారం

**అప్రమత్తంగా ఉండాలని భక్తులకు హెచ్చరిక**

**తిరుమల:** తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం రాత్రి తిరుపతి జూ పార్కు రోడ్డులో చిరుత సంచరించింది. వేకువజామున ఒంటిగంట సమయంలో గాలిగోపురం సమీపంలోని మెట్ల మార్గంలో సంచరించింది. నడక మార్గంలోకి వచ్చి.. పిల్లిని వేటాడి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సీసీ కెమెరా దృశ్యాలను చూసి దుకాణదారులు షాక్ అవుతున్నారు. చిరుత సంచారం సమాచారంపై మెట్ల మార్గం వద్ద దుకాణదారులు ఫారెస్ట్, టీటీడీ విజిలెన్స్కు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీ చేయగా.. చిరుత జాడ ఎక్కడా కనిపించలేదు. టీటీడీ అధికారులు నడక మార్గంలో భక్తులను అలెర్ట్ చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకే 12 ఏళ్ల లోపు చిన్న పిల్లలను నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిని ఇచ్చారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

# సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్ లైన్స్

## వర్సీటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసే కుట్రలు

## ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు రఘురాం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 4 (జనం సాక్షి)




రాష్ట్రాల హక్కులను కాల రాసే నిర్ణయాలు యూజీసీ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి కామారెడ్డి డిగ్రీ కాలేజ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం కామారెడ్డి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండాను వర్సీటీలలో అమలుపరిచేందుకు కుట్రలు చేస్తుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలు రాజ్యంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం. అన్నారు.మంగళవారం కామారెడ్డి డిగ్రీ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని, ఆగ్రహం వ్యక్తంచేశారు. దానిలో భాగమే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషాయికరణకు పూనుకున్నారని, ఆరోపించారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ జనవరి 6న ముసాయిదా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని, విద్యలో కేంద్ర, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఉంటూ రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో వీసీల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని,, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర యూనివర్సిటీలు రాష్ట్ర అసెంబ్లీ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడతాయని రాష్ట్ర ప్రభుత్వమే యూనివర్సిటీలకు నిధులు కేటాయిస్తుందని కానీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ల ను నియమించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి చెందిన వారిని ప్రొఫెసర్లుగా రిపోర్టు చేయ డానికి కుట్రలు చేస్తున్నారని దీనిని రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి వ్యతిరేకించాలని వారు అన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, నెట్ అవసరం లేకుండా 'మాస్టర్స్ డిగ్రీ' ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీ నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై తన విధానాలను బలవంతంగా రుద్దుతోందని దుయ్యబట్టారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు గవర్నర్‌లతో వీసీల నియామకం పై వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నాయని, ఆ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని కేంద్రంపై, యూజీసీ వత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కామారెడ్డి జిల్లా కన్వీనర్ శివప్రసాద్, నాయకులు నవీన్ కృష్ణ, గణేష్ ,నవీన్ పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏండ్ల తర్వాత తెరుచుకున్న రహదారి



## సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం

ఏటూరునాగారం,మార్చి 04(జనంసాక్షి)

25 సంవత్సరాల తరువాత పోలీస్ స్టేషన్ ముందు రహదారి తెరిపించుటకు కృషి చేసిన మంత్రి సీతక్క చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. జేసీబీ సహాయంతో రోడ్ మరమ్మతులు చేపిస్తున్నారు. ఆగిపోయిన రోడ్ తెరిపించినందుకు ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు, ముగ్గులతో అలంకరణ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత మంత్రి సీతక్క కృషితో తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు, సహకరించిన మంత్రి సీతక్క కి, తెలంగాణ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం చేసి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ట్రాన్స్పోర్ట్స్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, కన్నాయిగూడెం మండల అప్సర్ పాషా, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, దేవులపల్లి విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయం లేదు

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 4 ( జనం సాక్షి)



: బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయం లేదని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి జిల్లా ఎస్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బర్డ్ ఫ్లూ అనే వ్యాధి ఎవియాన్ ఇన్ఫ్లుఎంజ అను వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది వలస పక్షుల ద్వారా పకులకు మాత్రమే కాకుండా జంతువులకు మనుషులకు సోకుతుంది. ఇ వ్యాధి హెచ్ ఎస్ ఎన్ ఐ పక్షులలో షోకి ప్రాణాంతక వ్యాధి. ఇది పశులలో సోకిన పది రోజుల పాటు లాలజలములో, విసర్జక వ్యర్థములలో వైరస్ రూపంలో ఉంటుంది. ఇ వ్యాధి సోకిన కోళ్లలో తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, శ్వాస ఆడకపోవడం, జ్వరం, దగ్గు,కండరాల నొప్పులు మరియు విరేచనాలు వంటి లక్షణాలతో మరణిస్తాయి. ఇ వైరస్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇ వ్యాధి. మనుషులకు సులభంగా వ్యాపించదు. వ్యాధి సోకిన కోళ్లత సన్నిహితంగా ఉన్న ఎడల వ్యాధి బారిన పడతారు. ఇ వ్యాధి సోకిన కోళ్ళ యొక్క పచ్చి గుడ్డును కాని చికెన్ కాని తీసుకోవడం వలన వ్యాధి సోక ప్రమాదం ఉంది. కావున గుడ్డును మరియు చికెన్ ను 75 డీగ్రీల సెంటీగ్రేడ్ పైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వలన వైరస్ చనిపోతుంది కావున అట్టి ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. ఈ మధ్య కాలంలో జిల్లాలో కొల్చారం మండలం నాయిని జలాలపురం గ్రామంలో మరియు టేక్మల్ మండల ఏల్లుపేట్ గ్రామంలో 3 రోజుల నుండి దాణా మరియు నీళ్లు అందిచాకపోవడం మూలాన తీవ్రమైన దాణా కొరత వలన కోళ్లలో రోగ నిరోదక శక్తి తగ్గటం వలన కొక్కర రోగం మరియు కాక్సిడియోసిస్ వలన మృతి చెందినివని ప్రాదమికంగా నిర్ధారించడం జరిగినది. అట్టి కోళ్ళ రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించడం జరిగినది. కోళ్లతో సన్నిహితంగా ఉండి పౌల్ట్రీ రైదులు చేతులకు గ్లాసులు మాస్కులు లేకుండా జబ్బు చేసిన కొల్లను గాని చనిపోయిన కోళ్లను గాని తాకరాదు. 20 నుండి 30 సేకన్లు పాటు చేతులను సబ్బుతో గాని సానిటైజర్ తో గానీ శుభ్రపరచుకోవాలి. షెడ్ చుట్టూ సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. షెడ్ లోపల సానిటైజర్ ఉపయోగించాలి. హఠత్తుగా కోళ్ళు మరణాలు సంభవించినచో జనవాస ప్రాంతాలలో గాని బహిరంగ ప్రాంతాలలో సడవేయరాడు. 6 పీట్ ల గొయ్యి తీసి సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లి పాతిపెట్టాలి లేదా కాల్చివేయాలి. పెడ్ లోపలకి కొత్త వ్యక్తులను మరియు దాణా, గుడ్లను రవాణా చేసే వాహనన్ని అనుమతించరాదు. షెడ్ లోపల ప్రదేశంను సోడియం హైపోక్లోరైడ్ లేదా పార్మాలిన్ ద్రావణంతో శుభ్రపరచుకోవాలి. గుడ్డును మరియు చికెన్ ను 70 డిగ్రీల సెంటీగ్రేడ్ సైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. అని తెలిపారు.

# నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గ్రౌండింగ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

కథలాపూర్, మార్చి 4 (జనంసాక్షి)



: ప్రభుత్వం నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున ఇబ్రహీం పట్నం మండలం ఎర్రాపూర్ గ్రామం, ఎర్రాపూర్ తండా, కథలాపూర్ మండల పోసానిపేట్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకో వాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు, స్లాబ్ దశలో 2 లక్షల రూపా యలు, మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందని అన్నారు. గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్, డిఈ హౌసింగ్ ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు దగ్ధం

రాజేంద్రనగర్, మార్చి4(జనం సాక్షి)



పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్న కారు నెం ఏపీ 28డివి 3696 లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.ఈ ప్రమాద ఘటనరాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నంబర్ 211 జరిగింది. వెంటనే కారులో పొగలు వ్యాపించడంతో అప్రమత్తమైన కారు డ్రైవర్ కారులో నుంచి కిందకు దిగేశాడు. దీంతో డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ఎక్స్ప్రెస్ వే పై ప్రమాదాలు జరగకుండా వెంటనే అక్కడి నుంచి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన పోలీసులు.

# ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.

గద్వాల నడిగడ్డ, మార్చి 4 (జనంసాక్షి)




నేటి నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి టి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలలో 8,341 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మధ్యాహ్నం వరకు మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉదయము 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా పరీక్ష సమయానికి గంట ముందుగానే చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# గంటకు 800 టన్నుల మట్టి బయటికి చేరవేత

## కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ
## ఢిల్లీ నుండి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం
## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు వేగవంతం

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 4(జనంసాక్షి):



మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో దోమల పెంట ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పై సమీక్ష సమావేశాన్ని డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న బృందాల అధికారులతో జరిగిన సమీక్షలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ) సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డిజిపి నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.
టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, మైనింగ్, ఫైర్ సర్వీసెస్ బృందాల కృషి, ర్యాట్ మైనింగ్ ప్రత్యేకతలు, ప్లాస్మా కట్టర్స్ వినియోగం వంటి అంశాలపై సమీక్ష జరిగింది. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, బృందాల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్వేయర్ బెల్ట్ ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకురానున్నట్లు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలియజేశారు.

# బైపాస్ రోడ్డు బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## సీపీఐ, సీపీఎం జిల్లా నాయకులు శ్రీనివాసులు, బాలస్వామి

చారకొండ, మార్చి 4 (జనంసాక్షి)




జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి (167) బాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు 2 కిలోమీటర్ల మెర చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణం పనుల్లో ఇళ్లు కోల్పోయిన 29 మంది బాధితులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా నాయకుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. మంగళవారం వారు చారకొండలో విలేకరులతో మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులు రోడ్డున పడ్డారని అన్నారు. బాధితులు 12 రోజుల పాటు రిలే నిరహార దీక్షలు చేపట్టడంతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు తహసీల్దార్ అద్దంకి సునిత బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామి ఇచ్చారని అన్నారు. అధికారులు వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆద కోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు ఆశోక్ గౌడ్, మద్దినారయణరెడ్డి, జెల్ల బాలయ్యగౌడ్, మొగిళ్ల శ్రీను మధు, మానుపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను వ్యతిరేకించండి

## పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

హయత్ నగర్ మార్చి 4 (జనంసాక్షి)



అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సంద ర్భంగా ప్రగతిశీల మహిళా సమూహాలు, ప్రాంతాల వారీగా, సభలు, సమావే శాలు జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అన్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ మహిళ లపై నిరంతరంగా కొనసాగు తున్న కుటుంబ హింస, వేధింపులు, హత్యలు, అత్యాచారాలు ప్రతిఘటించాలని, మహిళల భద్రతను డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రాలు విడుదల చేయాలని, ప్రజా ప్రాతినిధ్య చట్టాలను సవరించి, వెంటనే మహిళలకు కేంద్ర, రాష్ట్ర శాసన సభల్లో, స్థానిక సంస్థల్లో జనాభా నిష్పత్తి మేరకు సమాన ప్రాతినిత్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పేదరిక నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక, కర్షక సంక్షేమ పథకాలు పకడ్బ ందీగా అమలు పరచాలని విద్యా, ఆరోగ్య వ్యాపారాలను అరికట్టి సకల జనులకు ప్రాథమిక అవస రాలైన తాగునీరు, వైద్య సౌకర్యాలు అందించాలని అన్నారు. సామ్రాజ్యవాద ప్రయో జిత యుద్ధాలను వ్యతిరేకిం చాలని, మహిళ లోకాన్ని వారు కోరారు. తక్షణ సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించే అందాల పోటీల వంటి నిరర్థక కార్యక్రమాలను నిలువరించాలని మహిళలంతా ముక్తకంఠంతో అకృత్యాలను, అన్యాయాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్**

**ములుగు ప్రతినిధి, మార్చి 03(జనంసాక్షి)**



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్ధనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.

రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హెూలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు

5 వేల మంది ప్రార్థనలో హాజరు అవుతారని, అలాగే అన్ని మండల కేంద్రములలోని ఈద్గాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్జ రహమతుల్లా బేగ్, హాజీ అబ్దుల్లాహ్ బిన్ అహ్మమద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, అబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

**ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు/వెంకటాపూర్,మార్చి04 (జనం సాక్షి):**




యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతొ కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేది లోపు పూర్తి చేయాలని,రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,డిపిఓ దేవ్ రాజ్,అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్,పర్యాటక అభివృద్ధి సంస్థ డి. ధనరాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్,ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ,విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ,తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ పై కాంగ్రెస్ నాయకుడు దాడి

**అత్యుత్సాహంతో అదే రిపోర్టర్ పై కేసు నమోదు చేసిన సీఐ**

**చెన్నూర్, మార్చి4 (జనం సాక్షి) :**





మండలంలోని కత్తెర శాల లో మల్లికార్జున స్వామి జాతర అనంతరం హుండి లెక్కింపు కార్యక్రమంలో భాగంగా స్వతంత్ర టీవీ రిపోర్టర్ శ్రీధర్ కవరేజ్ కి వెళితే కాంగ్రెస్ నాయకుడు దాడి చేశాడు. బాధిత రిపోర్టర్ దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే తిరిగి అదే రిపోర్టర్ పై కేసు నమోదు చేయడమే కాకుండా దాడి సమయంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకుడికి ఎదురు తిరిగి ఆపినందుకు గాను వారి పైన, అంతేకాకుండా దాడి సమయంలో లేని వారిపై కూడా సిఐ కేసు నమోదు చేయడం జరిగింది. స్వతంత్ర టీవీ స్టాఫర్, కొందరు విలేకరులు కలిసి సిఐ దగ్గరికి వెళ్లి నిజాలు తెలుసుకొని కేసు చేయాలని కోరితే ఇతనిది ఏమీ తప్పులేదు అక్కడ ఉన్న మా పోలీసులను అడిగి తెలుసుకున్నాను. నీకు ఏమి కాదు ఆ కేసు తీసేస్తా వీళ్ళని ఎందుకు తీసుకొచ్చావు అని దాట వేస్తూ సమాధానం ఇచ్చాడు. ఇక్కడ విధులు చేపట్టిన నాటి నుండి సీఐ అదే తంతు కొనసాగిస్తున్నాడు,ఖద్దర్ ఖాకి ఒకటైతే ఏదైనా చేయొచ్చు అని అధికార పార్టీ అండ దండలతో వాస్తవాలను ప్రచురిస్తున్న రిపోర్టర్ల పై అణచివేయడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడు. సివిల్ కేసులలో భూతగాదాలలో తలదూర్చు తున్నట్లు ప్రజల నుండి గుసగుసలు వినబడుతున్నాయి, చట్టాలను గౌరవిస్తూ ప్రజలను రక్షించాల్సిన అధికారులే ఈ విధముగా వ్యవహరిస్తున్నారని ఒక ప్రక్క బాధితులు, ప్రజలు, రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రశ్నిస్తే ఏమి కేసులలో ఇరికిస్తాడో నన్న భయాందోళనలో నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఊరుకోవడమే తప్ప చేసేదేమీ లేదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గంగువార్ చెరువులో నీట మునిగి ఇద్దరి దుర్మరణం

**న్యాల్ కల్, మార్చ్ 04, (జనం సాక్షి)**





ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గంగువార్ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మృతులిద్దరూ.. జహీరాబాద్ - బీదర్ రోడ్డు, గంగువార్ గ్రామ శివారులోని ముల్తాని బాబా దర్గాను దర్శించుకునేందుకు వచ్చి సమీపంలోని చెరువులో స్నానాలు చేసేందుకు వెళ్లి మృతి చెందారు. జహీరాబాద్ గ్రామీణ వల అధికారి జక్కుల హనుమంతు, ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర, లాతూర్ పట్టణం, పంచపూర్ కాలనీకి చెందిన సంజయ్ కామెడే (50), ఎస్.కె ఫయూం (17)లు ఇద్దరు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం బాగోలేని కారణంగా దర్గాను దర్శించుకుని, బాబాను దర్శించు కునేందుకు మంగళవారం మధ్యాహ్నం వచ్చారు. దర్శనానికి ముందు గంగువార్ గ్రామ శివారు, ముల్తాని బాబా దర్గా సమీపానగల చెరువులో స్నానాలు చేసేందుకు వెళ్లారు. చెరువులో ఉన్న అధిక నీరును గుర్తించకపోవడం, ఈత రాకపోవడంతో ఇద్దరు నీట మునిగారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న స్థానిక పోలీసులు సంజయ్ కామెడే (50) మృతదేహాన్ని వెలికి తీశారు, మరో మృతదేహం కోసం గాలింపు చేపట్టారు. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న హర్యానా గవర్నర్

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ఈఓ**



**కొమురవెల్లి (జనంసాక్షి) మార్చి 04**



కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు మంగళవారం రోజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ కు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ముఖమండపంలో కుటుంబ సమేతంగా పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు స్వామివారి చిత్రపటం అందజేసి స్వామివారి శాలువాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజే శారు. ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈఓ బుద్ధిని శ్రీనివాస్, చేర్యాల సీఐ ఎల్. శీను, కొమురవెల్లి ఎస్ఐ ఎల్.రాజుగౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, బిజెపి నేతలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి

**వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**పాలకుర్తి, మార్చి 04(జనంసాక్షి)**



పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అభిప్రాయపడ్డారు. మం గళవారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్బాష షేక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో నిద్ర లేకపోతే అనారోగ్యానికి గురవుతారని దీంతో పరీక్ష రాయలేరని, అందుకోసం ఆరు గంటలు ప్రతి విద్యార్థికి నిద్ర అవసరమన్నారు. మూడు సం వత్సరాల క్రితం ప్రశ్న పత్రాలను కూడా చదవాలని, మానసిక వత్తిడికి గురికావద్దని సూచించారు. ఈ పదిహేను రోజులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. తాను కూడా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే ముందు గత నాలుగేళ్ల క్రితం జరిగిన ప్రశ్న పత్రాలను రివిజన్ చేశానని అప్పుడు 500 మార్కులు సాదించానని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పదో తరగతిలో జనగాం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా చదవాలని కోరారు.

విషయ నిపుణులతో మోటివేషన్

ఈ నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించగా, హైదరాబాద్కు చెందిన మోటివేటర్ వేణుగోపాల రెడ్డితో పాటు జనగాంకు చెందిన విషయ నిషణుడు సామ్యూల్ ఆనంద్,

నరసింహ మూర్తి, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి సబ్జెక్ట్ వారిగా విద్యార్థులకు ఎల్ఈడి ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే మంచి మార్కులు సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో డీఈవో రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ప్రదానోపా ధ్యాయులు శోభారాణి, శైలజ, రమేష్, జక్కుల రవీందర్, వీరమనేని వెంకటేశ్వరరావు, నరేందర్రెడ్డి, రాపాక విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**వరంగల్ బ్యూరో మార్చి 04 (జనం సాక్షి)**



ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు . విద్యా,ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో నెలకొనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నేటి అభివృద్ధి చెందిన సమాజంలోనూ అలాంటి పరిస్థితులు పోయి మహిళలకు సమున్నత స్థానం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజంలోని బాలికలను, మహిళలను గౌరవించే విధంగా పెంచాలన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని అన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాలలో మహిళల మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతిలి మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణించినప్పుడే సమాజం ఎదుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. బాల బాలికలను సమానంగా తల్లిదండ్రులు పెంచాలన్నారు. భావి జీవితం కోసం ఒక ప్రణాళికతో లక్ష్యం కోసం బాలికలు బాగా చదవాలన్నారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. ఎంచుకున్న ఏ రంగంలోనైనా ముందుకెళ్లాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని మహిళలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 4 (జనం సాక్షి) :**



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి వెల్లడించారు. భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ ఉందని. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగిందని. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశానుసారం మంగళవారం కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కమరెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్, డైలీ మార్కెట్, సుభాష్ రోడ్, పాన్ చౌరస్తా బడా మసీద్, నిజం సాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, రైల్వే గేట్ బతుకమ్మ కుంట, పాత బస్టాండ్ మరియు తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ మేడం గారు మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది 145 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 4 ( జనం సాక్షి ):**



సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కొల్చారం మండల వరిగుంతం గ్రామంలో మంగళవారం రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు. ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు.

# నిజాంపేటలో రహదారి ఆక్రమణల తొలగింపు

- 8 కాలనీలకు తొలగిన ట్రాఫిక్ ఇబ్బందులు





**హైదరాబాద్, మార్చి 04 (జనంసాక్షి) :** నిజాంపేట మున్సిపాలిటీ వార్డ్ నంబర్ 12లోని బాలాజీ హిల్స్, ఇందిరమ్మ కాలనీ రహదారుల ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. రహదులను ఆక్రమించి అపార్ట్మెంట్ ర్యాంపులు, రోడ్డు మీదకు జరిగి మొక్కలకోసం ఫెన్సింగ్ లతో పాటు.. పై అంతస్తులకు చేరేందుకు ఐరన్ ఫ్రేమ్ మెట్లను స్థానికులు ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ కాలనీలో రహదారులను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు, అదనంగా గదులు నిర్మించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని హైడ్రాకు ఫిర్యాదులందాయి. వెంకటరాయనగర్, బాలాజీ కాలనీ, కేఎన్ ఆర్ కాలనీ, కొలను తులసి రెడ్డి (కేటీఆర్) కాలనీల వెళ్లేందుకు వీలు లేకుండా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయని హైడ్రాను స్థానికులు ఆశ్రయించారు. ఓల్డ్ ఏజ్ హోం నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్‌కు నిజాంపేట రహదారుల మీదుగా వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఉదయం, సాయంత్రం వేళ పాఠశాల మినీ బస్సులు, అత్యవసర వాహనాలు కూడా తిరగలేని దుస్థితిపై బాలాజీ హిల్స్ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ ఆక్రమణలపై కోర్టును ఆశ్రయించడం.. తొలగించడానికి కోర్టు తీర్పు ఉన్నా ఎలాంటి చర్యలు చేపట్టలేదంటూ స్థానికుల ఆరోపించారు. ఆక్రమణలు తొలగించాలంటూ రెండు నెలలు గడువు ఇచ్చినా.. ఫలితం లేకపోవడతో నిజాంపేట మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా చర్యలు తీసుకుంది. రోడ్డుమీదకు వచ్చిన కట్టడాలు, దుకాణాలు, ఫెన్సింగ్‌ల తొలగించారు. బాలాజీ హిల్స్ కాలనీలోని పలు రహదారులతోపాటు అక్కడ ఇందిరమ్మ కాలనీదారుల్లో కబ్జాల తొలగించారు. బాలాజీహిల్స్ కాలనీతోపాటు.. నిజాంపేట మున్సిపాలిటీ 12వ వార్డు నివాసితులు కూల్చివేతలకు సహకరించారు. రహదారులను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం, అదనంగా గదులు నిర్మించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నయంటూ ఇందిరమ్మ కాలనీ వాసులకు చెప్పి అధికారులు తొలగించారు. కిలోమీటరుకు పై ఆక్రమణలు తొలగింపు.. ఊపిరి పీల్చుకున్న వాహనదారులు. ఆక్రమణల తొలగింపుతో ట్రాఫిక్ ఇబ్బంది ఉండదంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మెట్రో రైలుతో పాటు.. ప్రధాన రహదారికి సులభంగాచేరుకునే అవకాశం లభించందంటూ బాలాజీ హిల్స్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

### ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

ఈ మార్గాల్లో వెళ్లాలంటే.. చాలా ఇబ్బందులు పడుతున్నాం. రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఎవరిని ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. హైడ్రా వచ్చి ఆక్రమణలు తొలగించడంతో ట్రాఫిక్ సమస్యలకు కొంతవరకు పరిష్కారం లభించనుంది.

**– శ్రీనివాసరావు, కేటీఆర్ కాలనీ నివాసితుడు**

### ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమ నోటీసులిచ్చాం

రెండున్నరేళ్లుగా రహదారుల ఆక్రమణలపై పోరాడుతున్నాం. కోర్టును కూడా ఆశ్రయించాం. ఆక్రమణలను తొలగించాలని కోర్టు తీర్పు కూడా ఉంది. మున్సిపాలిటీ అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. అయినా ప్రయోజనం లేకపోయింది. హైడ్రాను ఆశ్రయించాం. వెంటనే విచారణ చేపట్టి హైడ్రా ఆక్రమణదారులకు రెండు నెలల క్రితం నోటీసులు కూడా ఇచ్చారు. ఎవరూ స్పందించకపోవడంతో నేడు కూల్చివేతలు చేపట్టారు.

**– చిరంజీవి, బాలాజీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు.**

### అక్రమణల తొలగించడం ఎంతో సంతోషం

చాలా ఏళ్లుగా మేము రోడ్డు మీద అవస్థలు పెడుతున్నాం. వాటర్ ట్యాంకర్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. పిల్లలను నడిపించుకుని పాఠశాలలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి. హైడ్రా అధికారులు వచ్చి ఆక్రమణలు తొలగించడం ఎంతో సంతోషం. హైడ్రాకు ఫిర్యాదు ఉంటే వెంటనే యాక్షన్ ఉంటుందని రుజువైంది.

**– విజయ్, బాలాజీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి**

### హైడ్రాను ఆశ్రయిస్తే ఆక్రమణలు తొలగించారు

మియాపూర్ మెట్రో స్టేషన్‌కు వెళ్లేందుకు నిజాంపేటలోని బాలాజీహిల్స్‌కాలనీ, ఇందిరమ్మ కాలనీ రహదారులు ప్రధానంగా మారాయి. దీంతో ఈ రహదారులను ఎగువ ప్రాంతాలకు చెందిన వారు వినియోగిస్తున్నారు. దీంతో ఇక్కడ ఏడెనిమిది కాలనీల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. హైడ్రాను ఆశ్రయిస్తే ఆక్రమణలు తొలగించారు.

**– లక్ష్మయ్య, బాలాజీ హిల్స్ కాలనీ నివాసితుడు**

# గల్ఫ్ అమరుల సభకు ప్రభుత్వం సన్నాహాలు

- గల్ఫ్ మృతుల కుటుంబాలతో సహపంక్తి భోజనం చేయనున్న సీఎం



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్, ప్రజాభవన్ లో త్వరలో 'గల్ఫ్ అమరుల సంస్మరణ సభ' ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిని స్మరించండి ! బ్రతికున్న వారి కోసం పోరాడండి ! అనే స్ఫూర్తితో గల్ఫ్ దేశాల్లో ఏ కారణంగా చనిపోయినా.. విధి నిర్వహణలో మరణం (ఆన్ డ్యూటీ డెత్) గా పరిగణించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం అందజేస్తున్నదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని అనిల్ ఈరవత్రి తెలిపారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులు సైనికుల లాంటి వారని, విదేశీ మారక ద్రవ్యం పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని 'గల్ఫ్ అమరులు' గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ 'గల్ఫ్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అనిల్ ఈరవత్రి తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చేయించారని అనిల్ తెలిపారు. గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో, క్షేమంగా మాతృభూమికి తిరిగి రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ... దురదృష్ట వశాత్తు గల్ఫ్ దేశాలలో అకాల మరణం చెందిన మన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని అనిల్ ఈరవత్రి తెలిపారు.

# టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు బిజెపి అభినందనలు

- ఉపాధ్యాయ సంఘాలకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, మార్చి4 (జనంసాక్షి) :** ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన మల్క కొమరయ్యకు కేంద్ర మంత్రి, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త అయిన మల్క కొమరయ్య విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు భాజపా విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు భాజపాను గెలిపించారో.. వాటి సాధనకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో లెక్కింపు కేంద్రం వెలుపల భాజపా అభ్యర్థి మల్క కొమరయ్యను అభినందించారు. ఎమ్మెల్సీగా గెలిపించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై కుట్రలు చేసినా భాజపా అభ్యర్థి విజయం సాధించారన్నారు. ఉపాధ్యాయులకు హ్యాట్సాఫ్ అని చెప్పారు. 317 జీవో కోసం భాజపా చేసిన పోరాటం ఫలితంగా ఈ విజయం దక్కిందన్నారు. భాజపా నాయకులు కార్యకర్తలు గెలుపు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్‌రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్, మరో చోట భాజపా మద్దతుతో బరిలో దిగిన అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి నల్గొండ–వరంగల్–ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించగా; ఉమ్మడి కరీంనగర్–నిజామాబాద్ –ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో భాజపా మద్దతు పలికిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందారు. ఈ రెండో చోట్లా సిటింగ్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు.

# రైతు కమిషన్‌తో మేధాపాట్కర్ భేటీ



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** దేశంలోనే ప్రముఖ సామాజిక, పర్యావరణ వేత్త మేధాపాట్కర్ హైదరాబాద్ లో పర్యటిస్తున్నారు. రెండు రోజుగా మూసీ నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. మూసీ పునర్జీవంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారిని పరామర్శించారు. మేధాపాట్కర్ పర్యటన చర్చనీయంగా మారింది. అయితే ఈరోజు బీఆర్కె భవన్లో ఉన్న వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ లతో మేధాపాట్కర్ సమావేశమయ్యారు. రెండు రోజులుగా నగరంలో తన పర్యటన, మూసీ పునర్జీవం ప్రాజెక్టు వల్ల ఇండ్లు కోల్పోయిన వారి విషయాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతుల గురించి కమిషన్ తో చర్చించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ పాలన చేస్తున్నారని రైతులకోసం 2 లక్షల రుణమాఫీ, 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అమలు చేస్తున్నట్లు కమిషన్ వివరించింది. అంతేకాదు మూసీ రివర్ ప్రాజెక్టులో ఇండ్లు కోల్పోయిన వారికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూములు, వ్యవసాయ భూములు కోల్పోయిన వారికీ ఆర్థిక సాయం, భూమికి బదులు మరోచోట భూములు కేటాయించడానికి సర్కార్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఫోర్త్ సిటీ విషయంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. మూసీ నది పూర్వ వైభవం తీసుకురావడానికి రాష్ట్ర సర్కార్ మూసీ పరివాహక ప్రాంత ప్రజలతో చర్చలతో ముందుకెళ్లాలని, పేదలకు పునరావాసం కల్పించడంలో జాగ్రత్తలు పాటించాలని ఈ సమావేశంలో మేధాపాట్కర్ కొన్ని సూచనలు చేశారు.

## మంత్రి ధనంజయ్ ముండే రాజీనామా

**ముంబై, మార్చి 4 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపానని మీడియాకు తెలిపారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# హాట్ టాపిక్‌గా పటాన్‌చెరు పాలిటిక్స్

- మీనాక్షి నజరాజన్ దృష్టికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యవహార శైలి
- వివరించిన మంత్రి కొండా సురేఖ.. ఫిర్యాదు చేసిన కాట శ్రీనివాస్ గౌడ్
- పార్టీకి వ్యతిరేకంగా పోటిచేసిన వారితో పనిచేయాల్సి వస్తోందని ఆవేదన
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని మీనాక్షి స్పష్టం




చాడ వేణుగోపాల్ రెడ్డి ( జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి )

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జిగా భాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులతో మీనాక్షి నజరాజన్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, మంత్రులు దామోదర్ రాజ నరసింహ, కొండ సురేఖ , వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తో పాటు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని నాయకులు గుర్తుంచు కోవాలని, ప్రతి నాయకుడు పార్టీకి కష్ట సమయాల్లో తోడుగా కార్యకర్తలకు అండగా ఉండాలని తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ నుంచి బయటకు వచ్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పని చేయాలని ఆదేశించారు. నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నాయకులంతా విబేధాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేసి రానున్న స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో నాయకులకు దిశనిర్ధేశం చేశారు.

### హట్ టాపిక్ గా పటాన్ చెరువు

జిల్లా కాంగ్రెస్ నాయకులు పార్టీలో జరుగుతున్న విషయాలను, ప్రజల్లో ప్రభుత్వ పట్ల స్పందనను మీనాక్షి ద్రష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతం చేయడానికి కాంగ్రెస్ నేతలను అభిప్రాయలను, సూచనలను తీసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యవహర శైలిపైన మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నియోజక ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసిన నాయకులతో కలిసి పనిచేయవల్సివస్తుందని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకోని పనిచేసినా తనకు కాదని ఎన్నికల ముందట వేరే నుండి వలస వచ్చినవారికి కాంగ్రెస్ పార్టీ ముందుగా టికెట్ ను ప్రకటించిందని, నియోజకవర్గ కార్యకర్తల అగ్రహంతో చివరి నిముషంలో తనకు కాంగ్రెస్ బిఫాం ఇచ్చిందని, సమయం, సమన్వయం లేక తను స్వల్ప మెజారీటితో ఓడిపోయనని చెప్పినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వేరే పార్టీల నుండి పోటిచేసిన వారు తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ లోకి వచ్చారని వివరించినట్టు తెలిసింది. బిఆర్ఎస్ నుండి తనపై గెలిచిన మహిపాల్ రెడ్డి తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి చేరాడని, కానీ గూడెం మహిపాల్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీని, స్థానిక నాయకులను అసలు పట్టించుకోవడం లేదని, ప్రజల్లోకి వెల్లినా కాంగ్రెస్ పార్టీ పేరును గాని, కండువాను కుడా కప్పుకోవడం లేదని చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నిజమైన కార్యకర్తలను కలుపుకు పోవడంలేదని చెప్పారు. మహిపాల్ రెడ్డి వల్ల పటాన్ చెరు కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా నష్టపోతున్నరని, నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయలని కోరాడు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ సైతం గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్నడని, ఎమ్మెల్యే వ్యవహర శైలి పార్టీకి నష్టం చేస్తుందనే విషయంను మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. అయితే విభేదాలు లేకుండా పార్టీ కోసం నాయకులంతా సమిష్టిగా పనిచేయలని కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు.

### కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా : కాట శ్రీనివాస్ గౌడ్



కాంగ్రెస్ పార్టీనే నమ్ముకోని గత పదిహేను యేళ్లుగా కష్టపడ్డ. కెసీఅర్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాటలు, ధర్నాలు చేశా. భారత్ జోడో యాత్ర నుండి మొదలు పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా విజయవంతం చేశా. కాంగ్రెస్ పక్షాన పోరాటం చేస్తే తనపై కేసులు కుడా నమోదు అయ్యాయి. పార్టీ ఏ భాద్యత ఇచ్చినా చిత్తశుద్దితో పార్టీ కోసం కష్టపడిన నన్ను కాదని ఎన్నికల ముందట వేరే నుండి వలస వచ్చిన వారికి ముందుగా టికెట్ ను ప్రకటించారు. నియోజకవర్గ కార్యకర్తల ఆగ్రహంతో చివరి నిమిషంలో నాకు బిఫాం ఇచ్చారు. సమయం, సమన్వయం లేక స్వల్ప మెజారీటితో ఓడిపోయాను.



# మామునూరు వద్ద తీవ్ర ఉదిక్తత

- భారీగా తరలివచ్చిన రైతులు.. మహిళలతో కలిసి ఆందోళన
- భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్

**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** మామునూరు ఎయిర్‌పోర్టు సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేశారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా.. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలి వచ్చారు. కాసేపటి క్రితమే ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370